

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :203 | శుక్రవారం నవంబర్ 20, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

పేదరికాన్ని భారత్ జయించింది

- భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది.
- 13 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు.
- 12 ఏళ్లలో పూర్తిగా మారిన ఆర్థిక వ్యవస్థ.
- కార్పొరేట్ పన్ను 30 నుంచి 22 శాతానికి తగ్గింపు.
- రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు.
- దేశాభివృద్ధికి సంస్కరణలు సూచించాలని పిలుపు.



భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, అదే సమయంలో అంతే వేగంతో పేదరికాన్ని కూడా దేశం జయించిందని ప్రధాని మోదీ (గ్రావీ వీశీఎఐ) అన్నారు. ఈ మేరకు ఫిక్కీ వార్షిక సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. దేశం మరింత ముందుకు వెళ్లడానికి అవసరమైన సంస్కరణలను నిస్సందేహంగా వెల్లడించాలని కార్పొరేట్ సంస్థలను కోరారు. "గత ప్రభుత్వం పేదరిక నిర్మూలనలో విఫలమైంది. భారత్ ఒకప్పుడు బలహీనమైన ఐదు దేశాల సరసన ఉండేది. 12 ఏళ్లలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా మారిపోయింది. భారత పురోగతికి ప్రపంచం సాక్షిగా నిలుస్తోంది.

2లో

అజిత్ దోవల్‌కు సమన్లు జారీచేయండి:



2లో

అమెరికా కోర్టు

- అజిత్ దోవల్‌కు సమన్లు జారీ చేయాలని అమెరికా కోర్టు ఆదేశం.
- మాజీ రా చీఫ్ సామంత్ గోయల్‌కూ సమన్లు.
- ఖలిస్థానీ నేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్ దాఖలు చేసిన కేసు.
- సివిల్ కేసులో నోటీసులు అందించాలని ఆదేశం.
- సమన్లు భారత్‌లోని సంబంధిత అధికారులకు పంపాలని సూచన.
- దోవల్, గోయల్‌పై ఆరోపణలను భారత్ ఖండించింది.

స్టాలిన్‌ను ఓడించిన వీఎస్ బాబు కన్నుమూత



2లో

- టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు (75) మృతి.
- కొళత్తూరు నుంచి స్టాలిన్‌పై ఘన విజయం.
- గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స.
- శ్వాసకోశ సమస్యతో ఆస్పత్రిలో చేరిక.
- గుండెపోటుతో గురువారం తుదిశ్వాస.

హెచ్ఐసీసీలో

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ప్రారంభం



వైద్య విద్యలో

ఏపీ ఆడబిడ్డలదే అగ్రస్థానం: చంద్రబాబు

- ఎంబీబీఎస్ సీట్లలో బాలికలదే పైచేయి.
- రాష్ట్ర కోటా సీట్లలో 61.34% బాలికలకు.
- బాలురకు 38.66 శాతం సీట్లు.
- ఆడబిడ్డల ప్రతిభ, పట్టుదలకు నిదర్శనం.
- బాలికల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం.
- సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రోత్సాహం: చంద్రబాబు.

2లో



జగన్ అక్రమాస్తుల కేసులపై హైకోర్టులో విచారణ



- జగన్ అక్రమాస్తుల కేసులపై తెలంగాణ హైకోర్టులో విచారణ.
- కేసులను త్వరగా తేల్చాలని పిటిషన్లు.
- మాజీ ఎంపీ హరిరామజోగయ్య పిటిషన్ దాఖలు.

2లో

2029లో రాష్ట్రంలోనే కాదు..

సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది: రేవంత్



సిద్దిపేట: 2029లో తెలంగాణలోనే కాదు.. సిద్దిపేట గడ్డపై కూడా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ పట్టణంలో అభివృద్ధి పనుల కోసం రూ.550 కోట్ల నిధులను ఈ ప్రభుత్వం కేటాయించినట్టు చెప్పారు."ఈరోజు సిద్దిపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా అని కార్యకర్తలు నిరూపించారు. 2004లో వార్డు మెంబర్‌గా కూడా గెలవని హరీశ్‌రావు.. వైఎస్సార్ భిక్షతో ఏకంగా మంత్రి అయ్యారు. కానీ, హరీశ్‌రావు మంత్రి అయ్యాక సిద్దిపేటలో కాంగ్రెస్ లేకుండా చేయాలని చూశారు. ఈ నియోజకవర్గ ప్రజలు కోరిన నాయకుడికే టికెట్ ఇస్తా.. గెలిపించుకునే బాధ్యత మీది. సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగిరితే ఈ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇస్తా. ఇవాళ హరీశ్‌రావు కుటుంబం ఎలా ఉంది? రామలింగారెడ్డి కుటుంబం ఎలా ఉంది.

2లో

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి

నాగార్జున మద్దతు

- 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' కార్యక్రమానికి ఆహ్వానం
- సినీ నటుడు నాగార్జునను కలిసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



2లో

రాజగోపాల్‌రెడ్డి విషయం

పరిశీలిస్తున్నాం



- కేటీఆర్ కొత్త డ్రామాకు తెరలేపారంటూ విమర్శ.
- కృష్ణా జలాలను ఏపీకి అప్పగించింది కేసీఆరేనని ఆరోపణ.

2లో

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026

సంపాదకీయం

ఆందోళనా తరానికి ఆశాదీపమైత్రి!

మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ, భీంరావ్ రాంజీ అంబేద్కర్‌లు ఆధునిక భారతదేశ మానవతా మహా శిఖరాలు. ఒకరు రాజకీయ దాస్యం నుంచి దేశాన్ని విముక్తం చేసిన మహానాయకుడు. మరొకరు సామాజిక దాస్యాన్ని నిర్మూలించేందుకు అనితరసాధ్యమైన కృషి చేసిన విప్లవకారుడు. ఇరువురూ సమకాలికులే, కానీ తమ జీవితకాలంలో స్నేహితులు కారు. దేశాన్ని ఉద్ధరించడమే ఇరువురి లక్ష్యం. అయినా తమ సామాజిక, రాజకీయ స్థానాలలోని దూరం వల్ల స్నేహితులు కాలేకపోయారు. అయితే జాతికి బాపూగా వందనీయుడు అయిన గాంధీ, బాబాసాహెబ్‌గా గౌరవం పొందుతున్న అంబేద్కర్ ఇప్పుడు స్నేహితులయ్యారు! మరింత స్పష్టంగా చెప్పాలంటే ఇరువురి ఆలోచనా ధోరణుల మధ్య ఒక ఏకీభావం, ఒక సమన్వయం సాధ్యమవుతోంది. మన గణతంత్ర రాజ్య భవిష్యత్తు విషయమై ఆందోళన చెందుతున్నవారికి, బహుశా మన ధరిత్రి శ్రేయస్సును పట్టించుకునేవారికి ఆ కొత్త స్నేహసంబంధం ఒక శుభసూచకం. కాలం వెలిగించిన ఆశాదీపమిది!

చరిత్రకారుడు రామచంద్రగుహ తన కొత్త రచన 'ఆర్గ్యుమెంట్స్ విత్ గాంధీ'లో గాంధీ, అంబేద్కర్‌ల జీవితకాలంలో వారి మధ్య చర్చలు, సైద్ధాంతిక వైరుధ్యాలు, ఇరువురి మరణానంతరం వాటి ప్రభావం, ప్రాధాన్యం, ఉపయుక్తత, చరిత్రను విపులంగా విశ్లేషించారు. మరణానంతర చర్చలో రెండు క్లిష్టదశలు ఉన్నాయి. మొదటిది స్వతంత్ర భారతదేశ మొదటి మూడు దశాబ్దాలలో గాంధీకి ఎనలేని ప్రాధాన్యం లభించింది. దైవ సమానుడుగా ప్రజలకు ఆయన ఆరాధ్యుడు అయ్యారు. అంబేద్కర్ విస్మరణకు గురయ్యారు. ఆయన ఆలోచనలు అలక్ష్యానికి లోనయ్యాయి. 1982లో నేను జేఎన్‌యూలో రాజనీతిశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఆధునిక భారతీయ రాజకీయ చింతనపై మాకు ఒక పాఠ్యాంశం ఉండేది. అందులో అంబేద్కర్ ఆలోచనల గురించిన ప్రస్తావన మచ్చుకు కూడా లేదు. రెండో దశ 1990ల్లో ప్రారంభమయింది. 1991లో అంబేద్కర్ శతజయంతి. అదే కాలంలో బాంసెఫ్ (కాన్షీరాం నెలకొల్పిన అఖిల భారత వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు చెందిన ఉద్యోగుల జాతీయ సమాఖ్య) జాతీయ స్థాయిలో ప్రాధాన్యం పొందడం ప్రారంభమయింది. అదే కాలంలో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమయింది. కమ్యూనిస్టు రాజ్య వ్యవస్థలు కూలిపోయాయి. ఆ సందర్భంలో అంబేద్కర్‌కు మేధో ప్రపంచంలోనూ, దేశ రాజకీయాలలోనూ మున్నెన్నడూ లేని ప్రాధాన్యం లభించడం మొదలయింది. కోట్లాది ప్రజలకు ఆయన ఆరాధ్యుడయ్యారు. గాంధీ భావజాలంపై సంశయాలు పెరిగాయి. అంబేద్కర్‌ను దైవసమానుడుగా భావించేవారు అంతకంతకూ పెరిగారు, ఇంకా అధికమవుతున్నారు. గాంధీపై ఏకకాలంలో హిందువుల శత్రువుగాను, కుల వ్యవస్థకు కుటిల రక్షకుడుగాను నిందలు వెల్లువెత్తాయి.

గాంధీ, అంబేద్కర్ ఆలోచనా ధోరణుల మధ్య సమన్వయాన్ని సాధించేందుకు మొదటి ప్రయత్నం డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా అనుయాయుల ద్వారా జరిగింది. లోహియా పిలుపు 'జాతి తోడో' (కులాన్ని నిర్మూలించండి) అంబేద్కర్ కుల నిర్మూలన ఆశయాన్ని ప్రతిధ్వనించింది. తననుతాను కుజాత్ (సామాజిక బహిష్కృతుడు)గా ప్రకటించుకున్న లోహియా అన్నిరకాల అన్యాయాలను తొలగించే ఆయుధం గాంధేయ సత్యాగ్రహం అని పరిపూర్ణంగా విశ్వసించిన నాయకుడు. కుల నిర్మూలన ఆశయాలను సత్యాగ్రహంతో ఆయన అనుసంధానించారు. ఆయన 'జాతి తోడో' పిలుపు గాంధీ, అంబేద్కర్ ఆలోచనా ధోరణుల మధ్య సమన్వయానికి మేధో ప్రాతిపదికలను నిర్మించింది. అయితే ఆ సమన్వయం లోహియా జీవితకాలంలో సాకారమవలేదు. 1950ల్లో అంబేద్కర్ తో సమావేశమై దేశ సమస్యల పరిష్కారానికి, అంతరాలు లేని కొత్త సమాజాన్ని నిర్మించే విషయమై చర్చలు జరపాలని లోహియా నిర్ణయించుకున్నారు. దురదృష్టవశాత్తు ఆ ప్రతిపాదిత సమావేశం జరగక ముందే అంబేద్కర్ మరణించారు. అయితే లోహియా రాజకీయ సంప్రదాయాల కొమ్మలు, రెమ్మలు అయిన 'సమతా సంఘటన్, మహారాష్ట్ర సోషలిస్ట్ ఫ్రంట్, సమాజ్‌వాదీ జన్ పరిషత్, సర్వోదయ కర్ణాటక పక్ష...' మొదలైనవి గాంధీ, అంబేద్కర్ ఆలోచనా స్రవంతుల మధ్య ఐక్యతకు తగు రాజకీయ ప్రాతిపదికలను సంసిద్ధపరిచాయి.

అయితే కులంపై గాంధీ వైఖరి ఈ ఐక్యత వర్ధిల్లి, వికసించేందుకు పెద్ద అవరోధమయింది. కులం విషయమై గాంధీ వైఖరిపై అంబేద్కర్ ప్రతిస్పందన గురించి రామచంద్రగుహ ఇలా వ్యాఖ్యానించారు: 'గాంధీ ఒక సంకోచించే సంస్కర్త అని అంబేద్కర్ భావించారు. కుల వ్యవస్థ నిర్మాణాన్ని నేరుగా సవాలు చేసేందుకు ఆయన సిద్ధంగా లేరని బాబాసాహెబ్ అనుకున్నారు. సంప్రదాయ హిందువులు గాంధీని ఒక ప్రమాదకరమైన అతివాద సంస్కర్తగా చూశారు. తమ మతంలోని ప్రధాన విశ్వాసాలను, మౌలిక పునాదులను బలహీనపరచడం ద్వారా తమ విశ్వాసాన్ని నాశనం చేసేందుకు గాంధీ కంకణం కట్టుకున్నారని సంప్రదాయవాదులు విశ్వసించారు'. గాంధీ మరణానంతరం కూడా సంప్రదాయ హిందువుల భయాలు సమసిపోలేదు. గాంధీకి వ్యతిరేకంగా రహస్య ప్రచారం జరిగింది. ఇది ఆరెస్సెస్ నాయకత్వంలో సాగింది. అయితే, గాంధీ కుల వ్యవస్థ రక్షకుడు అనే భావన కుల వ్యతిరేక రాజకీయ, మేధో వర్గాలలో బాగా బలపడింది.

కుల వ్యవస్థపై గాంధీ వైఖరిని అంబేద్కర్ సంశయంతో చూశారనడంలో సందేహం లేదు. అయితే ఇటీవలి కాలంలో డి.ఆర్ నాగరాజ్, నిషికాంత్ కోల్గే, శశిభూషణ్ ఉపాధ్యాయ తదితర మేధావుల రచనలు గాంధీ, అంబేద్కర్ ఆలోచనా ధోరణుల మధ్య వైరుధ్యాలను కొత్తకోణంలో విశ్లేషించాయి. వాటిని వివరంగా చూద్దాం. రాడికల్ రాజకీయాలకు కొత్త వస్త్రాలను తొడిగేందుకు గాంధీ అంబేద్కర్‌లను పడుగు, పేకలుగా ఉపయోగించిన నవ మేధావి డి.ఆర్ నాగరాజ్. ఈయన చేనేత సామాజిక వర్గానికి చెందిన కన్నడిగుడు. 'సెల్ఫ్ ప్యూరిఫికేషన్ వెర్సెస్ సెల్ఫ్ రెస్పెక్ట్: ఆన్ ది రూట్స్ ఆఫ్ దళిత్ మూవ్‌మెంట్' అనే వ్యాసంలో గాంధీ, అంబేద్కర్ ఆలోచనా విధానాల మధ్య వ్యత్యాసాలను ఆయన విశ్లేషించారు. ఈ ఇరువురు నాయకులు ఒకరినొకరు ప్రభావితం చేసుకున్నారని నాగరాజ్ అభిప్రాయపడ్డారు. గాంధీ కేవలం నైతిక వైఫల్యంగా చూసిన అంటరానితనాన్ని అంబేద్కర్ రాజకీయ వ్యవస్థకు ముడిపెట్టారని, అలాగే గాంధీ ఆలోచనలు అంబేద్కర్‌లో నైతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం గురించిన అవగాహనను పెంపొందించాయని ఆయన పేర్కొన్నారు.

మార్క్ లిండ్లీ 1997లో రాసిన 'హౌ గాంధీ కేమ్ టు బిలీవ్ క్యాస్ట్ మస్ట్ బి డిస్మాంటిల్డ్ బై ఇంటర్ మ్యారేజ్' అనే వ్యాసం కుల వ్యవస్థ, కులాంతర వివాహాల విషయంలో గాంధీ ఆలోచనలలో వచ్చిన సమూలమార్పును వివరించింది. 1920ల్లో వర్ణాశ్రమ ధర్మాన్ని సమర్థించిన గాంధీ 1940ల నాటికి కుల వ్యవస్థను నిర్మూలించేందుకు కులాంతర వివాహాలే ఏకైక మార్గమని విశ్వసించారని ఈ వ్యాసకర్త పేర్కొన్నారు. రావుసాహెబ్ కస్బే తన మరాఠీ రచనలలో గాంధీ ఆలోచనలను అంబేద్కర్ దృక్కోణం నుంచి విశ్లేషించారు. నిషికాంత్ కోల్గే రాసిన 'గాంధీ ఎగెనెస్ట్ క్యాస్ట్' (2018) అనే పుస్తకం కుల వ్యవస్థపై గాంధీ వ్యక్తం చేసిన అభిప్రాయాల పరిణామాన్ని వివరించింది. వర్ణాశ్రమ ధర్మాలు, కులాల గురించి సంప్రదాయ భావాల నుంచి కాలక్రమేణా బయటపడి, కుల నిర్మూలన వైపు గాంధీ మారిన తీరును కోల్గే విశ్లేషించారు. ఆయనలో ఈ మార్పు ఒక్కసారిగా సంభవించలేదని, అది కాలక్రమేణా వచ్చిందని వివరించారు. శశిభూషణ్ ఉపాధ్యాయ తన పుస్తకం 'గాంధీ అండ్ ది క్యాస్ట్ క్వశ్చన్ ఇన్ కలోనియల్ ఇండియా' (2025)లో కులం గురించి గాంధీ ఆలోచనల్లో మార్పువచ్చిన క్రమాన్ని వివరించింది. వర్ణ వ్యవస్థను సమర్థించడం, కులం విషయంలో ఆయన చూపిన ద్వంద్వ వైఖరి ఒక రాజకీయ వ్యూహం మాత్రమే కాదని ఉపాధ్యాయ పేర్కొన్నారు. ఒంటరివ్యక్తులతో కూడిన పాశ్చాత్య సమాజ నమూనాకు భిన్నంగా ఒక సమష్టి సమాజాన్ని నిర్మించాలని గాంధీ తపనపడ్డారని ఆయన వివరించారు.గాంధీ, అంబేద్కర్ ఆలోచనా విధానాల మధ్య ఉన్న విభేదాలను ఈ మేధో అధ్యయనాలు పరిష్కరించలేవు. పరిష్కరించాల్సిన అవసరం కూడా లేదు. అయితే అవి వారి మధ్య ఉన్న విరోధం అనే అడ్డంకిని తొలగించాయి. గాంధీ--అంబేద్కర్‌ల చర్చ వారి జీవితకాలంలో ఆ ఇరువురి నియంత్రణలో ఉన్నది. వారి మరణానంతరం ఆ చర్చ మనకు చెందినది. మనం దానిని మళ్లీమళ్లీ సరికొత్తగా చేయవచ్చు, లేదా గడచిపోయిన కాలం నాటి అంశాలపై మనం గొడవపడుతూ ఉండిపోవచ్చు. లేదా కన్నడ రచయిత దేవనూర్ మహాదేవ అన్నట్టు... గాంధీ, అంబేద్కర్ ఆలోచనల, ఆచరణల స్ఫూర్తిని ఆవాహన చేసుకుని మరింత ప్రగతిశీలంగా ముందుకు సాగిపోవచ్చు. ఇది మనపైనే ఆధారపడి ఉందనేది స్పష్టం. నేటి యువ భారతీయులు చేసిన వీధిపోరాటం ఇప్పటికే అటువంటి పురోగతి సాధించింది.

ఎడిటర్ చైతన్య

జగన్ అక్రమాస్తుల కేసులపై హైకోర్టులో విచారణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జగన్ అక్రమాస్తుల కేసులను త్వరగా తేల్చాలంటూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. గతంలో ఈడీతో పాటు మాజీ ఎంపీ హరిరామజోగయ్య ఈ పిటిషన్లు దాఖలు చేశారు. 15 ఏళ్లుగా విచారణ కొనసాగుతోందని.. పలు కేసుల్లో 150కి పైగా డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు చేశారని ఈడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. డిశ్చార్జ్ పిటిషన్లపై ప్రస్తుతం సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగుతోందని చెప్పారు. కేసులను రోజువారీగా విచారించాలని హరిరామజోగయ్య తరపు న్యాయవాది కోరారు. రోజువారీ విచారణ చేపట్టాలని 2024లోనే సుప్రీంకోర్టు ఆదేశించినా ఇప్పటి వరకు పురోగతి లేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జగన్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హరిరామజోగయ్య వ్యక్తిగత ఆసక్తితోనే ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారన్నారు. అనంతరం తదుపరి విచారణను హైకోర్టు నవంబర్ 30కి వాయిదా వేసింది.

రాజగోపాల్‌రెడ్డి విషయం పరిశీలిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

- క్రమశిక్షణ విషయంలో అందరికీ ఒకే విధానం.
- బనకచర్లపై లేఖలతో పర్యావరణ అనుమతులు నిలిచాయి.
- ఏపీ సొరంగం నిర్మాణంపై మంత్రి ఉత్తమ్‌తో చర్చ.

హైదరాబాద్: నాగార్జునసాగర్ పేరుతో కేటీఆర్ కొత్త డ్రామాకు తెరలేపారని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. కృష్ణా నీటిని ఏపీకి అప్పగించిందే కేసీఆర్ అని ఆరోపించారు. తెలంగాణ వాటా నుంచి ఒక్క నీటి చుక్కను కూడా తాము పోనివ్వమన్నారు.

"ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్ వ్యాఖ్యలను గమనిస్తున్నాం. క్రమశిక్షణ విషయంలో అందరూ సమానమే. కొత్త ఇన్‌ఛార్జి రాగానే అన్ని అంశాలను పరిశీలిస్తారు. రాష్ట్రానికి వచ్చే నీటి విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. బనకచర్లపై కేంద్రానికి లేఖలు రాయడం వల్లే పర్యావరణ అనుమతి ఆగింది" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మరోవైపు నాగార్జున సాగర్ సమీపంలో ఏపీ నిర్మిస్తున్న సొరంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో మాట్లాడి మహేశ్‌కుమార్ గౌడ్ ఆరా తీశారు. బీఆర్ఎస్ విమర్శలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేఆర్ఎంబీకి రాసిన లేఖల వివరాలను ఉత్తమ్ తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి

నాగార్జున మద్దతు

మొదటిపేజీ తరువాయి

మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహించనున్న 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున మద్దతు ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి నాగార్జునను మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు.

ఈ ఆహ్వానానికి నాగార్జున సానుకూలంగా స్పందించి, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన నడకలో పాల్గొనేందుకు అంగీకరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ' పిలుపు స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించడం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ అవగాహన కార్యక్రమం దోహదపడనుంది. సినీ ప్రముఖుల భాగస్వామ్యంతో యువతలో మరింత చైతన్యం తీసుకురావచ్చని నిర్వాహకులు భావిస్తున్నారు.

2029లో రాష్ట్రంలోనే కాదు.. సిద్ధిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది: రేవంత్

మొదటిపేజీ తరువాయి

సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ సభ్యులకు కనీసం సొంత కారు కూడా లేదు. వారి కుటుంబానికి మాత్రం రూ.వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎలా ఉన్నారో ప్రజలు ఆలోచించాలి. రంగనాయక్‌సాగర్ దగ్గర హరీశ్‌రావుకు, కేటీఆర్‌కు హైటెక్ సిటీకి దగ్గరలోని జన్వాడలో, కొండపోచమ్మ దగ్గర కేసీఆర్‌కు వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? ఉద్యమంలో పాల్గొన్న, త్యాగాలు చేసిన.. ఎంతో మంది కుటుంబాలు అప్పుల్లో ఉన్నాయి.



అందుకే హరీశ్‌రావుకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదు..

కేసీఆర్, హరీశ్‌రావు కుటుంబాలు, వారి బంధువులు మాత్రం రూ.వేలకోట్లు సంపాదించారు. తెలంగాణ కోసం శ్రీకాంత్‌చారి ఎల్బీనగర్ చౌరస్తాలో ప్రాణత్యాగం చేశారు. కేసీఆర్ మాత్రం తన కుమారుడు, కుమార్తె, అల్లుడు, బంధువులకు పదవులు ఇచ్చుకున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత్‌చారి తల్లికి మాత్రం కేసీఆర్ పదేళ్లపాటు ఏ పదవి ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో పన్నుల రూపంలో ప్రజల నుంచి రూ.20లక్షల కోట్లు వచ్చాయి. ప్రాజెక్టుల పేరిట మరో రూ.8లక్షల కోట్లు అప్పులు చేశారు. ప్రాజెక్టుల్లో బాగా దోపిడీకి పాల్పడినందుకే కదా 2018లో రెండో సారి గెలిచిన తర్వాత హరీశ్‌రావుకు మంత్రి పదవి ఇవ్వలేదు.

తెదేపాతో ఏనాడో తెగదెంపులు చేసుకున్నా..

నన్ను సీఎంగా చేసిన ప్రజలకు, తెలంగాణ నేలకు ఎందుకు అన్యాయం చేస్తాను? తెదేపాతో ఏనాడో తెగదెంపులు చేసుకున్నా.. నాకు ఆ పార్టీతో ఏం సంబంధం? కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టింది కేసీఆర్, హరీశ్‌రావు కాదా? అప్పటి ఏపీ సీఎం జగన్‌ను ప్రగతి భవన్‌కు పిలిచి.. విందు ఇచ్చి.. రాయలసీమ ప్రాజెక్టు కట్టుకో అని చెప్పింది కేసీఆర్ కాదా? కమీషన్లకు ఆశపడి రాయలసీమ ప్రాజెక్టుకు మీరు సహకరించలేదా? రోజా ఇంటికి వెళ్లి రొయ్యల పులుసు తిని.. రాయలసీమ రతనాల సీమ కావాలని చెప్పింది కేసీఆర్ కాదా?హరీశ్‌రావు ముందుండి నిర్మించిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది" అని సీఎం విమర్శించారు.

పేదరికాన్ని భారత్ జయించింది

మొదటిపేజీ తరువాయి

పాత విధానాలు భారత్ వృద్ధిని అణచివేశాయి. కాలం చెల్లిన విధానాలు దేశాభివృద్ధిని కుంటుపరిచాయి. గత విధానపరమైన వైఫల్యాలు దేశ వృద్ధిని ఆలస్యం చేశాయి" అన్నారు.కార్పొరేట్ సంస్థలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. "గత 13 ఏళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని ఇటీవల ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది. ఇది భాజపా హయాంలోనే సాధ్యమైంది. వ్యాపారులను ప్రోత్సాహించేందుకు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించాం. అదేవిధంగా వ్యక్తిగత వార్షిక ఆదాయం రూ.12 లక్షల వరకు ఉన్న వారికి పన్ను మినహాయింపు కల్పించాం. ఇది స్నేహపూర్వక ప్రభుత్వం. మీరంతా (పరిశ్రమ వర్గాలను ఉద్దేశిస్తూ) మా స్నేహితులే. దేశం మరింత వేగంగా పురోగతి సాధించేందుకు అవసరమైన సూచనలను ఓపెన్ మైండ్‌తో చెప్పండి. రాబోయే 20 ఏళ్లలో తీసుకునే ప్రతి దీర్ఘకాలిక పెట్టుబడులకు 'ఇండియా ఫస్ట్' పునాది కావాలి. ఇది స్వయం సమృద్ధి సాధించడంతో పాటు మీ వ్యాపారానికి మరిన్ని అవకాశాలను అందిస్తుంది" అని మోదీ అన్నారు. అదేవిధంగా వ్యవసాయం, సంబంధిత రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

అజిత్ దోవల్‌కు సమన్లు జారీచేయండి:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ కోర్టు ద్వారా భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ (ూయిత్ ణశీఱుశ్రీ), రా మాజీ చీఫ్ సామంత్ గోయల్ కు తమ సమన్లు అందజేయాలని అమెరికాలోని ఫెడరల్ కోర్టు అభ్యర్థించింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ దాఖలు చేసిన దావాపై విచారణకు సంబంధించి ఈ ఉత్తర్వులిచ్చింది.

"ఈ సివిల్ కేసులో ప్రతివాదులకు నోటీసులు అందించేందుకు భారత్‌లోని రిసీవింగ్ కోర్టు సహకరించాలని గౌరవపూర్వకంగా అభ్యర్థిస్తున్నాం" అని న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి కేథరిన్ పొలాక్ ఫిల్లా పేర్కొన్నారు. భారత న్యాయస్థానాలతోనే ఈ సమన్లను వారికి పంపించాలన్నారు. ఇప్పటికే ఈ సమన్లను సదరు కోర్టు.. దిల్లీలోని పటియాలా హౌస్ కోర్టుకు పంపించింది.

తనను హతమార్చేందుకు భారత అధికారులు కుట్రపన్నారని ఆరోపిస్తూ ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ దాఖలు చేసిన సివిల్ దావా విచారణ ప్రక్రియలో భాగంగా కోర్టు ఈ చర్య తీసుకుంది. అయితే, ఈ పిటిషన్‌లోని ఆరోపణలను భారత ప్రభుత్వం ఇప్పటికే తోసిపుచ్చింది. డోభాల్, సామంత్ గోయెల్‌పై పన్నూ చేసిన ఆరోపణలు దురుద్దేశపూరితమైనవి, పచ్చి అబద్ధాలని విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

స్టాలిన్‌ను ఓడించిన వీఎస్ బాబు కన్నుమూత

మొదటిపేజీ తరువాయి

చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌పై గెలిచిన టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు (75) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆయన గురువారం తుదిశ్వాస విడిచారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొళత్తూరు నుంచి టీవీకే తరఫున బరిలో దిగిన వీఎస్ బాబు.. స్టాలిన్‌ను ఓడించి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. శ్వాసకోశ సంబంధిత సమస్యతో సెప్టెంబర్ 9న చెన్నైలోని ఎంజీఎం హెల్త్‌కేర్‌లో చేరిన ఎమ్మెల్యేని కాపాడేందుకు వైద్య బృందం ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన పరిస్థితి మరింత క్షీణించిందని, ఆ తర్వాత గుండెపోటు రావడంతో మధ్యాహ్నం ప్రాణాలు విడిచారని వైద్యులు వెల్లడించారు.

మాజీ సీఎం స్టాలిన్ దిగ్భ్రాంతి

తనపై ఎమ్మెల్యేగా గెలిచిన వీఎస్ బాబు మరణంపై మాజీ సీఎం, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "వీఎస్ బాబు మరణ వార్త నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఆసుపత్రిలో అనేక రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని సమాచారం అందుతూ వచ్చిన తరుణంలో అకస్మాత్తుగా మరణించారన్న వార్త దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

హెచ్‌ఐసీసీలో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: హెచ్‌ఐసీసీలో ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ప్రారంభమైంది. సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు. 'కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో' ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణహిత రహదారుల నిర్మాణం, ఏఐ, డిజిటల్ టెక్నాలజీ వ్యవస్థలపై చర్చించనున్నారు.

వైద్య విద్యలో ఏపీ ఆడబిడ్డలదే అగ్రస్థానం: చంద్రబాబు



మొదటిపేజీ తరువాయి

అమరావతి: వైద్య విద్యలో ఆంధ్రప్రదేశ్ ఆడబిడ్డలు అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు (జష్ట్రుఅఎతీుఎఖఎబ) హర్షం వ్యక్తం చేశారు. ఎంబీబీఎస్ రాష్ట్ర కోటా సీట్లలో బాలురను మించి బాలికలు సీట్లు సాధించడం వారి ప్రతిభ, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. రాష్ట్ర కోటా సీట్లలో 61.34 శాతం యువతులే దక్కించుకోగా.. బాలురు 38.66 శాతానికే పరిమితమయ్యారని తెలిపారు. ఆడబిడ్డల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసం, ఆశయాలకు ఇది ప్రతిబింబమని హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఆడబిడ్డకు సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వారు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని.. విజయాలు సాధిస్తూ నాయకత్వ స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహిస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావు లేదు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం

మంచి రహదారులు లేని దేశం అభివృద్ధి చెందదు

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ 85వ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





హైదరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ

2047 మన దేశానికి ఎంతో ప్రాధాన్యం ఉన్న సంవత్సరం.. మనం స్వాతంత్ర్యం సాధించి నాటికి వందేళ్లు అవుతుంది. జాతీయ ప్రయోజనాలు, దేశ భద్రత, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమం విషయంలో రాజకీయాలకు తావులేదు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు, మిగిలిన సమయంలో దేశాభివృద్ధిపైనే దృష్టి సారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో దేశం ప్రగతి సాధించడానికి తనవంతు కర్తవ్యంగా తెలంగాణ కూడా తోడ్పాటును అందిస్తుందని ముఖ్యమంత్రి సాగుతున్నామని, 2034 నాటికే 1 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

దేశ జనాభాలో 2.5 శాతం ఉన్న తెలంగాణ, జాతీయ జీడీపీలో 5 శాతం వాటా అందిస్తోందని, 2047 నాటికి దానిని 10 శాతానికి పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధికి సంబంధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అందించిన ప్రతిపాదనలకు కేంద్రం సంపూర్ణ సహకారం అందించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని సీఎం కోరారు.

హైదరాబాద్ హెచ్ఐసీసీలో గురువారం ప్రారంభమైన ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) 85వ వార్షిక సదస్సుకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ తన వంతుగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యానికి తగినట్లు తెలంగాణ రైజింగ్ విజన్‌తో ముందుకు సంపన్న దేశాలు గొప్ప రహదారులను నిర్మించవని, గొప్ప రహదారులే దేశాలను ధనిక, అభివృద్ధి చెందిన దేశాలుగా మారుస్తాయని ముఖ్యమంత్రి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) తమ విజన్‌కు నిదర్శనాలని చెప్పారు. ఆర్థిక ప్రగతి కోసం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించామని, అందులో ఓఆర్ఆర్ లోపల ఉన్న 2,100 చదరపు కిలోమీటర్ల హైదరాబాద్ నగరాన్ని క్యూర్ (జఖ=జు)గా గుర్తించామని, అందులో సేవల రంగానికి (సర్వీసెస్) ప్రాధాన్యమిస్తామన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్యూర్ (ూఖ=జు) ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కారిడార్‌గా తీర్చిదిద్దుతామన్నారు. చైనా ప్లస్ వన్ అనే వ్యూహానికి ఇది తాము చూపే జాతీయ పరిష్కారమని తెలిపారు. ఆర్ఆర్ఆర్ వెలుపలి నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న రేర్ (=ూ=జు) ప్రాంతాన్ని వ్యవసాయం, వ్యవసాయాధారిత పరిశ్రమల కోసం అభివృద్ధి చేస్తామని వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రహదారులనే కాక ఇతర పనులను తమ రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ చేపడుతోందని సీఎం వెల్లడించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనం, నిమ్స్ విస్తరణ, టిమ్స్ (ఎ×మీ), వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా మొత్తం 8 వేల పడకలను ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు.

వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలిలో ఆసియాలోనే అతిపెద్ద ఎక్స్‌పోగా లిఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ సదస్సుకు పరిశ్రమల ప్రతినిధులు, నిపుణులు తరలిరావాలని సీఎం ఆహ్వానించారు.

కొనసాగుతున్న చెరువుల పరిరక్షణ

ఒకే రోజు 3 చెరువులకు హైడ్రా ఫెన్సింగ్

2924 గజాల పార్కు, ప్రజావసరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, నవంబర్ 19: జన తెలంగాణ

క్యూర్ (కోర్ అర్బన్ రీజయన్ ఎకానమీ) పరిధిలో చెరువుల పరిరక్షణను హైడ్రా కొనసాగిస్తోంది. ఇప్పటికే పలు చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిలను రక్షిస్తూ ఫెన్సింగ్ వేసిన హైడ్రా గురువారం 3 చెరువులకు ఫెన్సింగ్ వేసింది. వీటితో పాటు.. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కూడా హైడ్రా కాపాడుతోంది. కీసర మండలం రాంపల్లి గ్రామ పరిధిలోని శ్రీనివాస్ కాలనీ, సర్వే నంబరు 414/105లో ప్రజావసరాలకు ఉద్దేశించిన 1127 గజాల స్థలాన్నిహైడ్రా కాపాడింది. అలాగే ఇదే ప్రాంతంలో 1797 గజాల పార్కు స్థలాన్ని కూడా హైడ్రా కాపాడింది. 1980లలో వేసిన ఈ లే ఔట్‌లో పార్కులు, ప్రజావసరాలకోసం కేటాయించిన స్థలాలను నోటరీమీద ప్లాట్లు చేసి అమ్మడం జరిగింది. అలా కొన్న వారు



ప్రీకాస్ట్ వాల్స్‌తో ప్రహరీలు ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే 300ల గజాలలో ఓ ఇంటిని కూడా నిర్మించారు. ఆ ఇంటికి మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ అంశం కోర్టులో ఉంది. దీంతో ఆ ఇంటిని వదిలేసి మిగతా ఆక్రమణలను తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గ్రామం సర్వే నంబరు 54లో ఉన్న చాకలి చెరువును కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మొత్తం 16.20 ఎకరాల చెరువు పరిధి కాగా ఇందులో దాదాపు 4 ఎకరాల వరకూ కబ్జాలకు గురౌతున్నట్టు స్థానికుల నుంచి ఫిర్యాదు అందింది. అక్కడ తాత్కాలికంగా వేసిన షెడ్డులను తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది. రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలంలోని ఫతుల్లగూడ చెరువుకు హైడ్రా ఫెన్సింగ్ వేసింది. 19 ఎకరాలకు పైగా ఉన్న ఎఫ్‌టీఎల్‌ను పరిరక్షిస్తూ హైడ్రా చర్యలు తీసుకుంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రామంలోని బందంకొమ్ము చెరువును కూడా హైడ్రా కాపాడింది. 27.056 ఎకరాల చెరువు భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ఆక్రమణలకు అడ్డుకట్ట వేసింది. చెరువుల భూములు ఆక్రమణలకు గురికాకుండా, వాటి పరిధులను కాపాడేందుకు హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టింది.

ు+ూ్రాణజూ పరిధిలోని 21 సర్కిళ్లలో బస్తీబాట కార్యక్రమాలు

క్షేత్రస్థాయిలో పర్యటించిన ఉన్నతాధికారులు.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

జవీణ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు విస్తృతంగా నిర్వహణ పనులు

హైదరాబాద్, నవంబర్ 19, జన తెలంగాణ

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు, విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి తక్షణమే పరిష్కరించాలనే లక్ష్యంతో ు+ూ్రాణజూ పరిధిలోని 21 సర్కిళ్లలో గురువారం ప్రజాబాట -- బస్తీబాట కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (జవీణ) శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను చేపట్టారు.

ఈ కార్యక్రమాల్లో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో ఉన్నతాధికారులు స్వయంగా పర్యటించి విద్యుత్ పంపిణీ వ్యవస్థ పనితీరును పరిశీలించారు. వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.

డీటీఆర్‌ల నిర్వహణ, విద్యుత్ భద్రతకు ప్రాధాన్యత

ప్రజాబాటలో భాగంగా వివిధ ప్రాంతాల్లో 100 ఖఎూ, 160 ఖఎూ, 315 ఖఎూ సామర్థ్యం కలిగిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (ణు=) వద్ద నిర్వహణ పనులు చేపట్టారు. డీటీఆర్ యార్డుల్లో పిచ్చిమొక్కలు, తీగలను తొలగించి శుభ్రపరిచారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి, అవసరమైన ప్రాంతాల్లో ూ లైన్లకు స్పేసర్లు ఏర్పాటు చేశారు.

ఐడీపీఎల్ సెక్షన్ పరిధిలోని 100 ఖఎూ బజరంగ్ బలి డీటీఆర్ వద్ద ఎ+ ఫ్యూజ్ నుంచి ట్రాన్స్‌ఫార్మర్ ఎు బుషింగ్ వరకు ఉన్న డ్రాప్ జంపర్లను భద్రతా చర్యల్లో భాగంగా ూదీ కేబుల్‌తో మార్చారు. =ుజ కాలనీలో ూ కేబుల్, ూ బుష్ రాడ్ల మార్పిడి పనులు చేపట్టారు. కీర్తి కుమార్ డీటీఆర్ వద్ద మూడు ఎ=జ ఫ్యూజులను మార్చారు.

మౌలాలి సెక్షన్ పరిధిలోని గౌరవ్ మార్కెటింగ్ డీటీఆర్ యార్డును శుభ్రపరిచారు. గుండ్ల సెక్షన్ పరిధిలోని పచ్చిల్ల గ్రామంలో ూూ-17 వద్ద ఓపెన్ వైరింగ్ కండక్టర్ స్థానంలో కొత్త కండక్టర్ ఏర్పాటు చేశారు. భవానీ కాలనీలో 160 ఖఎూ డీటీఆర్ మరమ్మతులు చేపట్టగా, శాబాద్ సెక్షన్ పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో సింగిల్ ఫేజ్ 25 ఖఎూ డీటీఆర్‌ను సరిచేశారు.

వినియోగదారులతో ముఖాముఖి.. సమస్యల పరిష్కారం

బాలాజీనగర్ సెక్షన్ పరిధిలోని బజరంగ్ నగర్‌లో 315 ఖఎూ డీటీఆర్ వద్ద ూ లైన్ నిర్వహణ పనులను అధికారులు పరిశీలించారు. మౌలాలి సెక్షన్‌లోని ఏఎస్ రావు నగర్‌లో వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడ స్పేసర్ల ఏర్పాటు, యార్డు శుభ్రత, ూ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు పనులు చేపట్టారు.



అల్విన్ కాలనీ సెక్షన్‌లో డీటీఆర్ నిర్వహణతో పాటు ణ-ూఅర్, ూూూూ ూఅర్, ఎష్ట్రవట్ ూఅర్ వివరాలను అధికారులు సిబ్బందితో సమీక్షించారు. జిన్నారం సెక్షన్ పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో ణజు/ూజూవతీఫ్అశీఅ, పటాన్‌చెరు సిబ్బందితో మాట్లాడి వినియోగదారుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, విద్యుత్ అంతరాయాలను తగ్గించి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు.

పలు ప్రాంతాల్లో ఉన్నతాధికారుల పర్యటనలు

మలక్‌పేట్ సెక్షన్‌లో మెట్రో జోన్ చీఫ్ ఇంజినీర్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. వేమన కాలనీలో మెద్చల్ జోన్ చీఫ్ ఇంజినీర్, మెద్చల్ సూపరింటెండింగ్ ఇంజినీర్, కూకట్‌పల్లి డివిజనల్ ఇంజినీర్ తదితరులు పాల్గొని నిర్వహణ పనులను పరిశీలించారు.

గద్వాల పట్టణంలోని నవరంగ్ టాకీస్ ప్రాంతంలో ూజు, ణజు, ూణజు, ూజు స్థాయి అధికారులు ప్రజాబాట నిర్వహించారు. షాద్‌నగర్ టౌన్ పరిధిలోని నాగులపల్లి రోడ్డు, కొత్తూరు సెక్షన్, సిద్ధిపేట పట్టణం, వేమన కాలనీ, నల్గొండ కలెక్టరేట్ పరిసరాలు, గోపాల్‌పూర్ గ్రామం, దేవరకద్ర సెక్షన్, కోహెడ గ్రామం, తిరుమలగిరి సెక్షన్, ఖాసింపేట గ్రామం, చింతలగౌరారం గ్రామం, మోడల్ స్కూల్ డీటీఆర్, పుదూర్ సెక్షన్ తదితర ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు నిర్వహించారు.

11 కేవీ విద్యుత్ వ్యవస్థ పనుల పరిశీలన

కీసర డివిజనల్ ఇంజినీర్ ఉప్పల్ డిపో వద్ద 11 కేవీ విద్యుత్ స్తంభం షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. ఎంఎంసీ కమిషనర్‌తో సమావేశమయ్యారు. అదేవిధంగా 11 కేవీ త్రీ-వే =వీఖ ఛార్జింగ్ ప్రక్రియను పూర్తి చేశారు.

మరోవైపు, ఈరోజు తెల్లవారుజామున 3 గంటలకు 33 కేవీ ధ్రీూ కండక్టర్ తెగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సిబ్బంది వెంటనే స్పందించి ఉదయం 7:15 గంటలకు బ్రేక్‌డౌన్‌ను క్లియర్ చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

విద్యుత్ వినియోగదారులకు జవీణ దిశానిర్దేశం

ప్రజాబాట -- బస్తీబాట కార్యక్రమాల సందర్భంగా జవీణ జితేష్ వి. పాటిల్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ సంబంధిత ఫిర్యాదులను ప్రాధాన్యతతో స్వీకరించి తక్షణమే పరిష్కరించాలి.

విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు ముందస్తు నిర్వహణ పనులు చేపట్టాలి.

డీటీఆర్‌లు, ఫీడర్లు, ూ లైన్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలి.

విద్యుత్ చౌర్యం, సాంకేతిక నష్టాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

ూూూూ యాప్‌లో నిర్వహణ పనులు, ఫిర్యాదులు, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి.

క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తూ, వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలి.

తిమ్మాపూర్ ప్రకండ విహెచ్‌పి నూతన కార్యవర్గ ఎన్నిక.

. ధర్మ పరిరక్షణకు హిందూ సమాజం సంఘటితం కావాలి.

వి హెచ్ పి క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం



కరీంనగర్ నవంబర్ 19 జన తెలంగాణ

విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) కరీంనగర్ జిల్లా ప్రకండ పర్యటనలో భాగంగా గురువారం తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లోని శ్రీ తపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో విహెచ్‌పి ముఖ్య సమావేశం ఘనంగా జరిగింది.

ఈ సమావేశానికి క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం, ప్రాంత సేవా ప్రముఖ్ కోమల రాజేందర్ రెడ్డి, విభాగ్ కార్యదర్శి అయోధ్య రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ ప్రకండ (మండల) నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తిమ్మాపూర్ మండల విహెచ్‌పి అధ్యక్షులు గాశివనాథుల శ్రీనివాస్ ,మండల కార్యదర్శి: కుమ్మరాజుల హరీష్, బజరంగదళ్ మండల సంయోజక్: వకళాభరణం మాధవ్ లు ఎన్నికయ్యారు.

అనంతరం జరిగిన సమావేశంలో క్షేత్ర సంఘటన కార్యదర్శి గుమ్మల సత్యం మాట్లాడుతూ... హిందూ సమాజ సంఘటితమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. సమాజ హిత చింతన, సమాజ నిర్మాణం మరియు హిందూ ధర్మ పరిరక్షణపై ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్ కార్యకర్తలు, వివిధ క్షేత్రాల ప్రతినిధులు మరియు హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలివెళ్లిన సంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు

నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి ప్రత్యేక బస్సుల్లో తరలింపు

సంగారెడ్డి ఐబీ వద్దకు చేరుకుని ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు



సంగారెడ్డి నవంబర్ 19 జన తెలంగాణ

సిద్దిపేటలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి ప్రత్యేక బస్సుల్లో కాంగ్రెస్ శ్రేణులు సభకు బయలుదేరారు.

నియోజకవర్గవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ముందుగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ర్యాలీగా సిద్దిపేటకు బయలుదేరి వెళ్లారు. దీంతో ఐబీ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లాయి.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కిరణ్ గౌడ్, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, అంకని ప్రవీణ్, సందీప్ రెడ్డి, వంశీ, రవి నాయక్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ. 19 లక్షల గంజాయి పట్టివేత..

38 కేజీల గంజాయి స్వాధీనం..

ఇద్దరి అరెస్ట్..



హైదరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ

ఒరిస్సా ప్రాంతం నుంచి రైల్లో గంజాయిని తీసుక వచ్చిన ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ సి టీం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై మంజు సిబ్బంది కలిసి పట్టుకున్నారు.

నిందితుల వద్ద 38 కేజీల గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

సికింద్రాబాద్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయిని తీసుకు వెళ్లాల్సినటువంటి వ్యక్తుల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఎస్టిఎఫ్ టీం అరెస్ట్ చేశారు.

ఈ కేసులో గంజాయి ఒరిస్సా నుంచి తీసుకొచ్చిన నీలేష్ 21 ఇయర్స్ టు ఫెన్ 19 ఇయర్స్ లను అరెస్ట్ చేసి గంజాయితో పాటు నిందితులిద్దరిని మల్కాజిగిరి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026

అమాట్ 2026 పోస్టర్ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

కరీంనగర్ నవంబర్ 19 జన తెలంగాణ

శ్రీనివాస రామానుజన్ భారత దేశ గణిత శాస్త్రానికి ఎనలేని అభివృద్ధి చేశారు

వారు భారతీయులందరికీ గొప్ప ఆదర్శమూర్తి

చిన్నతనంలోనే గణిత శాస్త్రంలో పట్టు సాధించి ఆశ్చర్యపరిచారు

గణిత శాస్త్రం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని మరియు వివిధ పోటీ పరీక్షలకు సైతం ఉపకరిస్తుందని అదే విధంగా భారతదేశానికి ప్రత్యేకంగా గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ గారు చేసిన సేవలు చాలా విశిష్టమైనవని మరియు చారిత్రాత్మకమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అతిపెద్ద ఒలంపియాడ్ అయిన అమార్ట్ - 2026 (ూమీూ - ూూూూ=జూ హీూూఎ ూూ్వీ×ూూణ ఎజూూ - 2026) పోస్టర్ను వారు ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు.

ఱఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమాట్ పరీక్షను చాలా అట్టహాసంగా నిర్వహించడానికి అన్ని సన్నహాలు చేయడం జరుగుతుందని వారు చెప్పారు.

ఈ పరీక్షను జాతీయ గణిత దినోత్సవం మరియు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని అల్ఫోర్స్



పాఠశాలల్లో ఁ కళాశాలల్లో చాలా గొప్పగా నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ సారి ఈ పరీక్ష రెండు లెవెల్స్ లో నిర్వహించడం జరుగుతుందని, 1వ లెవెల్ : ఆబ్జెక్టివ్ టైప్ - 25 ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయని, అదే విధంగా సరైన జవాబుకు 4 మార్పులు మరియు తప్పు జవాబుకు -1 మార్కు ఉంటుందని చెప్పారు. ఈ పరీక్షను 6వ డిసెంబర్ ఉదయం 10 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.

ఱఈ స్థాయిలో అర్హత పొందినటువంటి వారు 2వ లెవెల్ పరీక్షకు అర్హులని వారు చెప్పారు. పరీక్షను డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు.

ఈ పరీక్షలో 10 ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ప్రశ్నకు 5 మార్కులు, మొత్తం 50 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. మీ సమీపాన ఉన్న ఏ అల్ఫోర్స్ పాఠశాల లేదా కళాశాలలోనైనా పరీక్షను రాయవచ్చని వారు చెప్పారు.

అన్ని తరగతులలో టాప్ 10 లో ఉన్న వారికి నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని, అదే విధంగా ప్రతి తరగతి నుండి టాప్ 20 లో ఉన్నటువంటి విద్యార్థులకు లిసర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ బహుకరించడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని వారి యొక్క ప్రతిభను చాటాలని వారు కోరారు.

ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని వారు తెలుపుతూ ప్రతి విద్యార్థి ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అందించేటువంటి ?4,44,444/- స్కాలర్షిప్స్ ను సైతం పొందాలని వారు కోరారు.

మరిన్ని వివరాలకు 9160294441 9133537444 నందు సంప్రదించగలరు.

ఈ కార్యక్రమంలో వివిధ అల్ఫోర్స్ పాఠశాలల, । కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉ విద్యార్థులు పాల్గొన్నారు

సైబరాబాద్ మూవ్స్ 2026 కార్యక్రమంలో పాల్గొన్న గౌరవనీయ ముఖ్యమంత్రి -- సురక్షిత రహదారులు, సుస్థిర రవాణా వ్యవస్థ, మెరుగైన అనుసంధానంతో కూడిన సైబరాబాద్ నిర్మాణానికి పిలుపు

సైబరాబాద్ నవంబర్ 19, జన తెలంగాణ

సైబరాబాద్ మూవ్స్ 2026 కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. సురక్షిత రహదారుల నిర్మాణం, సుస్థిర రవాణా విధానాల ప్రోత్సాహం మరియు మెరుగైన రవాణా అనుసంధానంతో కూడిన సైబరాబాద్ అభివృద్ధి లక్ష్యానికి ఈ కార్యక్రమం మరింత బలాన్ని చేకూర్చింది.

ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, పోలీస్ ట్రాఫిక్ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.సైబరాబాద్ మూవ్స్ 2026లి కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సుస్థిర రవాణా విధానాలపై అవగాహన కల్పించడం, నగరంలో పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా వినూత్న రవాణా పరిష్కారాలను అన్వేషించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ మూడు రోజుల కార్యక్రమం వివరాలు:

కార్యక్రమ వివరాలు:

- లితేదీలు:లి నవంబర్ 26 నుండి 28 వరకు, 2026
- లిసమయం:లి ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు
- లివేదిక:లి టీ-హబ్, రాయదుర్గం, సైబరాబాద్

లిరిజిస్ట్రేషన్ కోసం:లి ్ట్రజూం:://ఽఎఎవతీుఽఘుఽఎశీజవం.అఅ

ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆలోచనలను పంచుకోవాలని, మెరుగైన రవాణా పరిష్కారాలను అన్వేషించాలని, సైబరాబాద్ నగర భవిష్యత్తు రవాణా వ్యవస్థ రూపకల్పనలో భాగస్వాములు కావాలని పౌరులు, విద్యార్థులు, నిపుణులు, పారిశ్రామిక ప్రతినిధులు మరియు ఇతర భాగస్వాములకు జవీజ పిలుపునిస్తోంది.సురక్షితమైన, స్మార్ట్ మరియు సుస్థిర రవాణా వ్యవస్థ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో నమోదు చేసుకుని చురుకుగా పాల్గొనాలని జవీజ విజ్ఞప్తి చేస్తోంది.

లిమీ పేరును నమోదు చేసుకోండి. ఉద్యమంలో భాగస్వాములు కండి. రండి -- మీ అడుగు ముందుకు వేయండి!

100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాల నిర్వహణపై ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్ల నిర్వాహకులకు అవగాహన సమావేశం

సైబరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు, నార్సింగి సర్కిల్ -- 45 పరిధిలోని ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు మరియు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల నిర్వాహకులతో ఈరోజు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో 100 మందికి పైగా పాల్గొనే కార్యక్రమాలు, వేడుకలు, సమావేశాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా కార్యక్రమానికి కనీసం 3 పని దినాల ముందుగా జూజదీ జుజవత్ ×త్అఖ్అశీఅ ్రశీతీుశ్రీ ద్వారా సంబంధిత స్థానిక సంస్థకు ముందస్తు సమాచారం అందించాలని తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా కార్యక్రమాల సమయంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తడి చెత్త, పొడి చెత్త తదితర నిర్దేశిత విభాగాలుగా వేరు చేయాలని, వేరు చేసిన చెత్తను అధీకృత చెత్త సేకరణ ఏజెన్సీకి అప్పగించాలని, చెత్త సేకరణ, రవాణా మరియు సరైన విధంగా పారవేతకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించడం జరిగింది.

ఈ సమావేశానికి 100 మందికి పైగా ఫంక్షన్ హాళ్లు, ఫామ్‌హౌస్‌లు, పబ్బులు, రెస్టారెంట్లు మరియు ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీల నిర్వాహకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు జారీ చేసిన సర్యులర్‌లోని మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఈ నిబంధనలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా మరియు కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేయడం జరిగింది. నిబంధనలు ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

నార్సింగి సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచి, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రతి సంస్థ నిర్వాహకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి మున్సిపల్ కార్పొరేషన్‌కు సహకరించాలని కోరడం జరిగింది.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు!

కూకట్పల్లి నవంబర్ 19 జన తెలంగాణ



మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ్రాజజ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి శ్రీ బండి రమేష్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో డివిజన్ ప్రెసిడెంట్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, మూసాపేట్ విలేజ్ సమీపంలో డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ ఆధ్వర్యంలో, ఐజీ పురంలో అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో బండి రమేష్ గారు పాల్గొని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని అన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ఇందిరాగాంధీ గారి ఆశయాలు, ఆదర్శాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్లు, యూత్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కొండారెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌లో 5 ఎంవీఏ సామర్థ్యం గల నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ విజయవంతంగా ఛార్జింగ్

విద్యుత్ సరఫరా సామర్థ్యం పెంపు.. ఓవర్‌లోడ్, తక్కువ వోల్టేజ్ సమస్యలకు పరిష్కారం

హైదరాబాద్, నవంబర్ 19, జన తెలంగాణ

: షాద్‌నగర్ డివిజన్, రాజేంద్రనగర్ సర్కిల్, == జోన్ పరిధిలోని 33/11 కేవీ పోమాల్‌పల్లి విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఎ+ూూణ-జూ నెట్‌వర్క్ విస్తరణ, విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. సంస్థ సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ గారి ఆదేశాల మేరకు ఇంజినీరింగ్ అధికారులు ఈ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేస్తున్నారు.



ఇందులో భాగంగా షాద్‌నగర్ డివిజన్, రాజేంద్రనగర్ సర్కిల్, == జోన్ పరిధిలోని 33/11 కేవీ పోమాల్‌పల్లి (కొండారెడ్డిపల్లి) సబ్‌స్టేషన్‌లో అదనంగా ఏర్పాటు చేసిన 5 ఎంవీఏ సామర్థ్యం గల పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ్రూ=-××)కు సంబంధించిన పనులను విజయవంతంగా పూర్తి చేశారు. ఇందులో భాగంగా ూఎ-×× బ్రేకర్‌ను కూడా ఏర్పాటు చేశారు.

ఈ నూతన పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 19.11.2026న ఉదయం 10:57 గంటలకు విజయవంతంగా ఐడిల్ ఛార్జింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్ (ఆపరేషన్స్), == జోన్ శ్రీ గోపయ్య గారు , సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఆపరేషన్స్), రాజేంద్రనగర్, డీఈ (ప్రొటెక్షన్ ఉ ఎ=జు), == జోన్-××, డీఈ (కన్‌స్ట్రక్షన్), రాజేంద్రనగర్, డీఈ (ఆపరేషన్స్), షాద్‌నగర్, ఏడీఈలు (ఒ=జు, ప్రొటెక్షన్, ఆపరేషన్స్), ఏఈలు, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు ప్రయోజనాలు:

ఈ అదనపు 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో కొండారెడ్డిపల్లి, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ సామర్థ్యం మరింత పెరగనుంది.

- పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా సామర్థ్యం మెరుగుపడుతుంది.
- ఇప్పటికే ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గుతుంది.
- ఓవర్‌లోడ్ సమస్యలను నియంత్రించేందుకు అవకాశం ఏర్పడుతుంది.
- తక్కువ వోల్టేజ్ సమస్యలను తగ్గించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు దోహదపడుతుంది.
- గృహ, వ్యవసాయ, వాణిజ్య వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు వీలవుతుంది.

తుర్కయాంజల్ సెక్షన్ పరిధిలోని లక్ష్మీ మెగా టౌన్‌షిప్ కాలనీలో బస్తీబాట కార్యక్రమం



హైదరాబాద్,నవంబర్ 19, జన తెలంగాణ

ూ+ూూణజూ ఆధ్వర్యంలో వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంతో పాటు, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించాలనే లక్ష్యంతో తుర్కయాంజల్ సెక్షన్ పరిధిలోని లక్ష్మీ మెగా టౌన్‌షిప్ కాలనీలో ఈరోజు బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ూ+ూూణజూ డైరెక్టర్ (కమర్షియల్) చి. చక్రపాణి సూపరింటెండింగ్ ఇంజినీర్ (సరోరీర్‌నగర్), డివిజనల్ ఇంజినీర్ (ఇబ్రహీంపట్నం), అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (తుర్కయాంజల్), అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్స్), తుర్కయాంజల్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వినియోగదారులకు యూనిఫాం సర్వీస్ లైన్ ఛార్జీలు (ఖూజ), సోలార్ నెట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలకు సంబంధించిన వివరాలపై అధికారులు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయా ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపట్టిన అభివృద్ధి, నిర్వహణ పనుల వివరాలను తెలియజేశారు.

అనంతరం కాలనీ వినియోగదారులతో అధికారులు నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను, విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు. వినియోగదారులు తెలిపిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రజలకు విద్యుత్ శాఖ మరింత చేరువ కావడం, వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం, నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే బస్తీబాట కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై కమిషనర్ సమీక్ష -- దరఖాస్తుల సత్వర పరిష్కారం, కీలక కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ఆదేశాలు

సైబరాబాద్ నవంబర్ 19, జన తెలంగాణ



సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్లు, చీఫ్ సిటీ ప్లానర్ (జజూ), డిప్యూటీ కమిషనర్లు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ లిభూసేకరణ, దీబఅశ్రీఽచీశీష దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదులు, లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ూ=ూ), కొనసాగుతున్న పనులు, కోర్టు కేసులులి మరియు టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన ఇతర కీలక కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సమస్యల పరిష్కారంలో పురోగతిని పరిశీలించడంతో పాటు, కొనసాగుతున్న పనుల స్థితిగతులను సమీక్షించి, వాటిని సత్వరమే పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం, సంబంధిత విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం, పెండింగ్ సమస్యలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

టౌన్ ప్లానింగ్ కార్యకలాపాల పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, పెండింగ్ అంశాలపై తగిన తదుపరి చర్యలు చేపట్టాలని, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్ని కార్యక్రమాలను నిర్దిష్ట కాలవ్యవధిలో సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రపంచ టాయిలెట్ దినోత్సవం"

హైదరాబాద్ నవంబర్ జన తెలంగాణ



"ప్రపంచ టాయిలెట్ దినోత్సవం" సందర్భంగా, జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం (ూూ)లోని 7వ అంతస్తులో గల కమాండ్ కంట్రోల్ రూమ్‌లో టాయిలెట్ల పనితీరు మరియు అవశ్యకతపై పారిశుధ్య సమావేశం జరిగింది. టాయిలెట్ సౌకర్యాలను మెరుగుపరచడం కోసం జీహెచ్ఎంసీ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అదనపు కమిషనర్ (ఆరోగ్యం ఉ భద్రత), ఈఈ ఎస్‌డబ్ల్యూఎం (ూూ), మరియు 30 సర్కిళ్ల డీఈఈలందరూ పాల్గొన్నారు.

అంతేకాకుండా, జీహెచ్ఎంసీలో కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో బల్క్ వేస్ట్ గార్బేజ్ జనరేటర్స్ (దీజె+=) రిజిస్ట్రేషన్లు, కొబ్బరి వ్యర్థాలు / కబాడీవాలా రీసైక్లర్లను ఆన్‌బోర్డింగ్ చేసే కార్యక్రమాలపై కూడా దృష్టి సారించారు.

భారత ఉక్కు మహిళ ఇందిరాగాంధీ జీవితం దేశానికే స్ఫూర్తి: మంత్రి వాకిటి శ్రీహరి

దేశ సమగ్రత, సమైక్యత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానేత ఇందిరాగాంధీ

పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం

హైదరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరొందిన భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ 109వ జయంతి సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఘనంగా నివాళులర్పించారు.

దేశ సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం అచంచల ధైర్యంతో పనిచేసిన గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ అని మంత్రి కొనియాడారు. దేశం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలో అసాధారణ నాయకత్వ పటిమతో భారత్‌ను ప్రపంచ వేదికపై శక్తిమంతమైన దేశంగా నిలిపారని పేర్కొన్నారు.'గరీబీ హటావో' నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేయడం, బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవానికి ప్రోత్సాహం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేపట్టిన కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి తెలిపారు.1971 యుద్ధ సమయంలో ఇందిరాగాంధీ ప్రదర్శించిన నాయకత్వం, బంగ్లాదేశ్ ఆవిర్భావంలో ఆమె పోషించిన చారిత్రక పాత్ర ఆమె దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు."ఇందిరమ్మ పేరు పేదలకు భరోసా.. ఇందిరమ్మ పాలన సంక్షేమానికి చిరునామా" అని మంత్రి శ్రీహరి అభివర్ణించారు. ఇందిరాగాంధీ ఆశయాల స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు.దేశం కోసం జీవించి, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ జీవితం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు."ఇందిరమ్మ ఆశయాలే మా మార్గదర్శకం.. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ సంకల్పం" అని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సమగ్ర భూ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలో చేపడుతున్న సమగ్ర భూ సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, రైతుల భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన రికార్డులు రూపొందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సమగ్ర భూ సర్వే అవగాహన సదస్సులలో భాగంగా గురువారం భీమిని మండలం రాజారాం గ్రామంలో నిర్వహించిన సదస్సుకు బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసీల్దార్ బికర్ణదాస్, కన్నెపల్లి మండలం నాగపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సుకు సబ్ కలెక్టర్, మండల తహసీల్దార్ రామచందర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భూముల కొలతలలో వ్యత్యాసాలు, సర్వే నంబర్లలో గందరగోళం, భూముల హద్దుల విషయంలో రైతుల మధ్య తలెత్తుతున్న వివాదాలు, ఒకరి భూమిలోకి మరొకరు ఆక్రమణలు జరగడం వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపట్టిందని తెలిపారు. గతంలో భూముల కొలతలు, పట్టా రికార్డులు, వాస్తవ సాగులో ఉన్న భూముల విస్తీర్ణం మధ్య వ్యత్యాసాలు ఉండటంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులను గుర్తించి పారదర్శకమైన భూ రికార్డులు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా రైతులకు జెండాలను అందజేయడం జరుగుతుందని, సంబంధిత భూముల సర్వే తేదీకి రెండు రోజుల ముందుగానే రైతులు తమ భూముల 4 వైపులా జెండాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో భూములను కొలతలు వేసి, ఖచ్చితమైన హద్దులు గుర్తించి డిజిటల్ మ్యాపులను రూపొందిస్తారని తెలిపారు. భూములకు సంబంధించిన కో-ఆర్డినేట్స్ ఆధారంగా భవిష్యత్తులో ఎప్పుడైనా భూముల హద్దులను గుర్తించే అవకాశం ఉంటుందని, తద్వారా భూ ఆక్రమణలు, హద్దుల వివాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి విస్తీర్ణం, అందులో ఉన్న పట్టాదారులు, వారి భూముల వివరాలను అనుసంధానం చేసి సమగ్ర మ్యాపులను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో భూముల కొనుగోలు, అమ్మకాలు, వారసత్వ బదిలీలు జరిగినప్పుడు మ్యాపులలో సంబంధిత మార్పులు సమోదు అవుతాయని, తద్వారా భూ రికార్డులలో పారదర్శకత పెరుగుతుందని వివరించారు. సర్వేలో భాగంగా ప్రభుత్వ భూములు, పట్టా భూములు, లావుని పట్టా భూములకు సంబంధించి వాస్తవ విస్తీర్ణాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లావుని పట్టా భూములకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల వాస్తవ స్థితిని పరిశీలించి, నిబంధనల ప్రకారం రికార్డులలో మార్పులు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టా భూములలో కొంతమందికి రికార్డుల ప్రకారం ఉన్న విస్తీర్ణం కంటే ఎక్కువ, మరికొంత మందికి తక్కువ భూమి ఉన్నట్లు గుర్తించిన సందర్భాలలో సంబంధిత రైతులకు వివరాలతో కూడిన జాబితా అందజేస్తామని తెలిపారు. రైతులు పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు అవకాశం కల్పిస్తామని, అంగీకారం కుదరని పక్షంలో నిబంధనల ప్రకారం వాస్తవ పరిస్థితుల దృష్ట్యా పట్టా హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య వారసత్వ వివాదాలు, సంతకాల సమస్యలు వంటి సివిల్ వివాదాలు సంబంధిత న్యాయస్థానాల పరిధిలో పరిష్కరించుకోవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 12 గ్రామాలలో భూ సర్వే ప్రక్రియ పూర్తయిందని, దాదాపు 90 నుంచి 95 శాతం వరకు సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందని, సుమారు 1 వేయి ఎకరాల విస్తీర్ణం ఉన్న గ్రామంలో సర్వే ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం గ్రామంలో రైతుల సమక్షంలో భూముల విస్తీర్ణం వివరాలను వెల్లడించి, వారి సంతకాలు తీసుకోవడంతో పాటు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. రైతులందరూ సమగ్ర భూ సర్వే ప్రాముఖ్యతను గుర్తించి, తమ భూములకు సంబంధించిన హద్దులను సక్రమంగా గుర్తించేందుకు అధికారులకు సహకరించాలని, తద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయబద్ధంగా భూ హక్కులు కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

భీమిని మండలం రాజారాం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యా బోధన, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని, వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశం ప్రారంభం

హైదరాబాద్: నవంబర్ 19 జన తెలంగాణ

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (x=జ) 85వ వార్షిక సమావేశం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరుకాగా, భారత ప్రభుత్వ కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ జైరాం గడ్కరీ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో డా. కె. ఇళంబరిథి, xూూ, ప్రభుత్వ కార్యదర్శి, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ, రాహుల్ గుప్తా, ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, న్యూఢిల్లీతో పాటు పలువురు ప్రముఖులు, విధాన నిర్ణేతలు, ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు, రహదారి మౌలిక సదుపాయాల రంగ నిపుణులు, ఇంజినీర్లు, పరిశోధకులు, పరిశ్రమల ప్రతినిధులు దేశవ్యాప్తంగా పాల్గొన్నారు. భారతదేశ రహదారులు, జాతీయ రహదారుల మౌలిక సదుపాయాల భవిష్యత్తుపై చర్చించేందుకు ఈ వేదిక అవకాశం కల్పించింది.

ఈ కార్యక్రమం సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం పంచుకోవడానికి, రహదారి ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న ఆధునిక అభివృద్ధిపై చర్చించడానికి, దేశ రవాణా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసే వినూత్న విధానాలను అన్వేషించడానికి ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్‌లో మొత్తం 19 సాంకేతిక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల ద్వారా పరిశోధనలు, అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంతో పాటు సాంకేతిక అభివృద్ధి, నిర్మాణ పద్ధతులు, నాణ్యతా ప్రమాణాలు, రహదారి భద్రత, సుస్థిర మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై విస్తృత చర్చలు జరగనున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు రహదారి రంగం ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారాలను అన్వేషించేందుకు, తమ అభిప్రాయాలను పంచుకునేందుకు ఈ సమావేశం దోహదపడనుంది.

తెలంగాణ రైజింగ్ లక్ష్యం దిశగా రాష్ట్రం ముందుకు సాగుతున్న తరుణంలో, రహదారి అనుసంధానాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడానికి, వివిధ రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించడానికి ఎంతో కీలకంగా నిలుస్తున్నాయి.

ఈ వార్షిక సమావేశం ద్వారా దేశంలోని రహదారి మౌలిక సదుపాయాల రంగానికి చెందిన ప్రముఖ నిపుణులందరూ ఒకే వేదికపైకి చేరుకున్నారు. సురక్షితమైన, పటిష్టమైన, భవిష్యత్తు అవసరాలకు అనుగుణమైన రహదారి నెట్‌వర్క్ నిర్మాణం కోసం అర్థవంతమైన చర్చలు, సాంకేతిక సహకారం, ఉమ్మడి లక్ష్య సాధనకు ఈ సమావేశం మార్గం సుగమం చేయనుంది.

సాగు బాగుతోనే సుభిక్షమైన తెలంగాణ

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

పలువురు ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాల ప్రదానం..

మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హయాంలో వ్యవసాయాభివృద్ధిపై పుస్తకావిష్కరణ



హైదరాబాద్ నవంబర్ 19 జన తెలంగాణ

సాగు బాగుంటేనే సుభిక్షమైన తెలంగాణ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనేదే తమ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగంలో బహుముఖ సేవలు అందించిన ప్రముఖులకు ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన నివాసంలో గురువారం అందజేశారు. వ్యవసాయ రంగానికి సేవలు అందించిన శాస్త్రవేత్తలు, పాత్రికేయులు, రైతులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఈ అవార్డులకు ఎంపిక చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ ఎం.సుగుణాకర్ రెడ్డి, డాక్టర్ ఎస్.డి.శిఖామణి ((వ్యవసాయ శాస్త్రవేత్తలు), దిలీప్ రెడ్డి (పాత్రికేయుడు), లోనావత్ శాంతా బాయి (గిరిజన రైతు), కె.లావణ్య (సేంద్రియ రైతు) ఇందిరా గాంధీ కృషి రత్న పురస్కారాలు అందుకున్నారు. ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ వ్యవసాయభివృద్ధికి అందించిన చేయూత, ఆ కాలంలో సాగు రంగంలో చోటు చేసుకున్న అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ రూపొందించిన పుస్తకాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కె.వి.ఎన్.రెడ్డి, ఎం.భవాని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వార ఆర్థిక సహాయాన్ని అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, వెంకటేశ్వర నగర్ డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి /షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 83 మంది లబ్ధిదారులకు 83,09,628/- ఎనబై మూడు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి చెక్కుల రూపేణా అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు 83 మంది లబ్ధిదారులకు 83 మంది లబ్ధిదారులకు 83,09,628/- ఎనబై మూడు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది అని , ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారు అని పి ఏ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. నిరుపేదల అడా బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా ,మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినది అని ,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పేదింటి వారి ఇండ్ల లో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మీ షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ గారు కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,మహిళ సోదరీమణులు మరియు లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రజాభిసేకరణను రద్దు చేయాలి..

•సీపీయం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్..



మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో జరిగే సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను రద్దు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసిల్దార్ కృష్ణయ్యకి వినతిపత్రం అందచేశారు,ఇట్టి సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ వీర్లపాలెం శివారులో నూతనంగా నిర్మించబోతున్న సోహం ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కంపెనీ వల్ల అనేక అనర్థాలు కలిగి ఉన్నాయని దీని వలన నీటి కాలుష్యం వాయువు కాలుష్యం మరియు పచ్చని పంట పొలాలలో అడవులలో తిరిగే వన్యప్రాణులను సైతం అక్కడ ఉండలేని పరిస్థితులు ఉంటాయని ఇప్పటికే ఈ ప్రాంతంలో వైటిపిఎస్ వలన అనేక రకాల ఇబ్బందులు చుట్టుపక్కల ప్రజలు పడుతున్నారని అన్నారు,వైటిపిఎస్ వల్ల వచ్చే నీటి కాలుష్యం వల్ల కృష్ణా నదిలో సుమారు రెండు కిలోమీటర్ల వరకు నీటి కాలుష్యం ఏర్పడి నీటిలో ఉండే జీవరాసులు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇలాంటి సమయంలో ఇటువంటి పరిశ్రమలు ఈ ప్రాంతంలో నిర్మించినట్లయితే కృష్ణ నదిపై నిర్మించబోయే దాదాపు రెండు పెద్ద లిఫ్టలకు వచ్చే నీరు కూడా ఇక్కడ నుంచి రావాల్సి ఉంది కాబట్టి ఇటువంటి పరిశ్రమలను అనుమతి ఇవ్వకూడదని అధికారులను వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు,ఈ కంపెనీ యాజమాన్యం వీర్లపాలెం మరియు చుట్టుపక్కల ఉండే గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలనీ అన్ని విషయాలను అధికార యంత్రాంగం విచారించిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణకు అనుమతి ఇవ్వాలని లేని పక్షంలో ఈ కంపెనీ నిర్మించబోయే ప్రాంతంలో ప్రజలను సమీకరించి వారికి పరిశ్రమ నుంచి వెలువడే నష్టాలను వివరించి పెద్ద ఎత్తున చైతన్యపంతులను చేసి సమరసిల పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్ర నాయక్,సిఐటియు మండల కార్యదర్శి బైరం దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం : పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు.



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో రూ.15 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆస్పిరేషనల్ టాయిలెట్స్‌ను పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు, ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరుగుదొడ్ల సౌకర్యాలు అందుబాటులో ఉండటం వల్ల పట్టణ పారిశుధ్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి మున్సిపాలిటీ పరిధిలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నిర్మించిన ఈ ఆస్పిరేషనల్ టాయిలెట్స్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, అధికారులు, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, ఆత్మా కమిటీ సభ్యులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ బీమా

•సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.. ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి



ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తోందని శాసన మండలి ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

మల్కాజిగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, అర్హులకు పింఛన్ల పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. తాజాగా ఇందిరమ్మ బీమా పథకం ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం కింద 18 నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులందరికీ రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. కుటుంబంలో అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఆదుకోవడమే ఈ పథకం ఉద్దేశమని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించుకునేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట సభకు వినాయక నగర్ కాంగ్రెస్ శ్రేణులు

•మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో 10 కార్లలో బయలుదేరిన పిట్టల నాగరాజు బృందం



తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేటలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వినాయక నగర్ 185వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సభకు బయలుదేరాయి. మొత్తం 10 కార్లలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దిపేట సభకు పయనమయ్యారు.

ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, బహిరంగ సభలకు కార్యకర్తలు సమిష్టిగా హాజరవుతూ పార్టీ పట్ల తమ నిబద్ధతను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. వినాయక నగర్ డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభకు తరలివెళ్లడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026

కూకట్ పల్లి ట్రక్ పార్క్ భూముల అమ్మకాన్ని ఆపే వరకూ పోరాటం ఆగదు ఎం ఎల్ ఏ మాదవరం కృష్ణారావు

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల అమ్మకాన్ని ఆపే వరకు పోరాటం ఆగదు.. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారు మరియు సిపిఐ, సిపిఎం సిపిఎం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పి. సత్యం అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోవర్ధన్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సదానందం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం, రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్ సంతోష్ లింగస్వామి, విజయ, సిపిఐ నాయకులు కృష్ణ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తమ గళం వినిపించారు.

ప్రజల భవిష్యత్తు కోసం ఈ నెల 22, 23 తేదీల్లో శాంతియుత నిరాహార దీక్షకు సిద్ధమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు. సి పి యం, సి పి ఐ, సి పి ఐ యం



ఎల్ , సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ , సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, ప్రధాన పార్టీ లు పాల్గొంటాయి

కూకట్‌పల్లిలో ప్రజల భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించిన ట్రక్ పార్క్ భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడానికి సిద్ధమవడంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ భూములను అమ్మవద్దంటూ పలుమార్లు నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సిన భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గతంలో రైతుల నుంచి భూములు సేకరించి, ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములను ఇప్పుడు వేలం వేయడం సరైన నిర్ణయం కాదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి ప్రాంతంలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు తరాలకు అవసరమైన పార్కులు, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రజా అవసరాల కోసం ఈ భూములు ఎంతో కీలకమని పేర్కొంటున్నారు.

ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ట్రక్ పార్క్ భూములను ప్రజల అవసరాలకే వినియోగించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 22, 23 తేదీల్లో శాంతియుత నిరాహార దీక్ష చేపట్టేందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని ఆయన కోరుతున్నారు.

భవిష్యత్తు తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ భూములను కాపాడుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేస్తున్నారు.

ధాన్యం సేకరణలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి,

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,



జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్స్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి కరుణాకర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్లతో కలిసి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పి సి ఎస్ ఎ పి లో పొందుపరిచిన మొత్తం 16 ప్రశ్నలకు అనుగుణంగా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఎల్-3 స్థాయి ధ్రువీకరణ సాధించేలా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియతో పాటు రైతులకు చెల్లింపులు సైతం ఎలాంటి జాప్యం లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ఏక్యూ నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని, ప్రతి స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు, గన్నీ సంచుల నిల్వలు, రవాణా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, పూర్తి స్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం సేకరణ నుంచి రవాణా, చెల్లింపుల వరకు ప్రతి అంశంలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, ఏవైనా అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగిరెడ్డిపల్లి ర్యాంపులో అసలేం జరుగుతుంది...!

దోచుకున్నోడికి దోచుకున్నంత.. తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత అన్న చందంగా సింగిరెడ్డిపల్లి ఇసుక ర్యాంపు వ్యవహారం సాగుతోందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీ పేరుతో నిర్వహిస్తున్న ఈ ర్యాంపు ద్వారా అసలు లబ్ధి ఎవరికి చేకూరుతోంది? సొసైటీలోని గిరిజన సభ్యులకు న్యాయం జరుగుతోందా? లేక సొసైటీ పేరును అడ్డుపెట్టుకుని తెరవెనుక కొందరు వ్యక్తులు ఇసుక వ్యాపారం సాగిస్తున్నారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

- పీసా గ్రామసభ నిర్వహించారా...?

ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు, ర్యాంపుల నిర్వహణకు పీసా చట్ట నిబంధనలు, గ్రామసభ ఆమోదం కీలకమైన అంశాలు. అయితే సింగిరెడ్డిపల్లి ర్యాంపు విషయంలో నిబంధనల ప్రకారం గ్రామసభ నిర్వహించి తీర్మానం చేశారా? గ్రామస్తులందరి సమక్షంలో నిర్ణయం తీసుకున్నారా? లేక గుట్టుచప్పుడు కాకుండా కొందరి సంతకాలతోనే ప్రక్రియను ముగించారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

- అనుమతులు ఒకచోట.. డంపింగ్ మరోచోటా...?

ర్యాంపు నుంచి తవ్విన ఇసుకను అనుమతులు ఉన్న ప్రాంతంలోనే నిల్వ చేయాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా ఇతర ప్రాంతాల్లో ఇసుక డంపింగ్ జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుమతులు, కేటాయించిన లొకేషన్లు, వాస్తవంగా ఇసుక నిల్వ చేస్తున్న ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉందా? ఉంటే దానికి



బాధ్యులెవరు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాల్సిన అధికారులు ఈ వ్యవహారంపై స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

- సొసైటీ సభ్యులకు దక్కుతున్నది ఎంత...?

సమ్మక్క-సారక్క ఇసుక సొసైటీలో సభ్యులుగా ఉన్న గిరిజనులకు ఈ ర్యాంపు ద్వారా ఎంత మేర ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది? ఇసుక తవ్వకాలు, రవాణా, విక్రయాల నిర్వహణ బాధ్యతలు ఎవరి చేతుల్లో ఉన్నాయి? సొసైటీ ఆదాయం, ఖర్చులు, సభ్యులకు అందుతున్న వాటా వివరాలు బహిరంగపరచాలని స్థానికులు కోరుతున్నారు. సొసైటీ పేరుతో అనుమతులు పొంది, నిర్వహణను మరెవరికైనా అప్పగించారా? అన్న అంశంపైనా విచారణ జరగాల్సి ఉంది.

- అధికారుల పర్యవేక్షణ ఏది...?

ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై పర్యవేక్షణ బాధ్యత కలిగిన రెవెన్యూ, మైనింగ్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనల అమలును



పరిశీలించాల్సి ఉంది. కానీ అక్రమ డంపింగ్ జరుగుతోందంటూ ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ చర్యలు కనిపించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమా? లేక మరేదైనా కారణమా? అన్న చర్చ మండలంలో జోరందుకుంది.

- సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్...!

జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సింగిరెడ్డిపల్లి ఇసుక ర్యాంపుకు సంబంధించిన అనుమతులు, పీసా గ్రామసభ తీర్మానాలు, సొసైటీ సభ్యుల వివరాలు, ఇసుక తవ్వకాల పరిమాణం, డంపింగ్ ప్రాంతాలు, రవాణా రికార్డులను సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. సొసైటీకి నిజమైన లబ్ధిదారులు ఎవరు? నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారెవరు? అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొరవడింది? అనే ప్రశ్నలకు విచారణ ద్వారా సమాధానాలు వెలుగులోకి రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరా గాంధీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మణుగూరు మండలంలోని ప్రజా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు హాజరై ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, నాయకత్వ పటిమ దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని తెలిపారు.పేదలు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం అనే లక్ష్యాలతో ఆమె చేపట్టిన కార్యక్రమాలు నేటికీ పాలకులకు, ప్రజాప్రతినిధులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల సంక్షేమం, ప్రజల అభ్యున్నతి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమ ఫలాలు అందించడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, జిల్లా ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

రెండో విడత జాబితా పై లబ్ధిదారుల నిరీక్షణ...!

- అర్హుల ఆశలపై కమిటీల పెత్తనం...?

- సర్పంచుల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని ప్రజల డిమాండ్.

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పినపాక మండలంలో ఆశించిన స్థాయిలో అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొదటి విడతలో ఇళ్ల మంజూరుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న పేద కుటుంబాలకు నిరాశ ఎదురుకాగా, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు రెండో విడత మంజూరుల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నాయి.

- అర్హుల ఎంపికలో అక్రమాల ఆరోపణలు....?

ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత కొరవడిందని, అర్హులైన నిరుపేదలకు కాకుండా రాజకీయ పలుకుబడి, వ్యక్తిగత పరిచయాలు ఉన్నవారికే ప్రాధాన్యత లభిస్తోందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ కమిటీల్లోని కొందరు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో ఇళ్ల మంజూరు చేయిస్తామంటూ కమిటీ సభ్యుల పేరుతో కొందరు డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు రావడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు కోరుతున్నారు.

- పేద ప్రజల ఆశలతో చెలగాటమా..?



రోజువారీ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకునే నిరుపేదలకు సొంతిల్లు ఇప్పటికీ ఒక కలగానే మిగిలింది. అద్దె ఇళ్లలో, పూరిగుడిసెల్లో, శిథిలావస్థకు చేరిన నివాసాల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలు ప్రభుత్వ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి. అర్హత ఉన్నప్పటికీ తమకు ఇల్లు మంజూరు కాకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇళ్లు ఇప్పిస్తామని డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు పథకం లక్ష్యాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నాయి.

- ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్న వ్యవహారం!

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకంలో ఇలాంటి ఆరోపణలు రావడం ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశంగా మారుతోంది. క్షేత్రస్థాయిలో ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిన అధికారులు సమగ్ర పరిశీలన చేపట్టకపోతే అనర్హులకు లబ్ధి చేకూరి, నిజమైన నిరుపేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేవలం జాబితాల ఆధారంగా కాకుండా ప్రతి గ్రామంలో అర్హుల ఆర్థిక పరిస్థితి, నివాస స్థితిగతులు, సొంత ఇల్లు ఉందా లేదా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కోరుతున్నారు.

- కమిటీల స్థానంలో సర్పంచుల పాత్రకు ప్రాధాన్యత ఇవ్వాలి!

గ్రామంలోని ప్రతి కుటుంబం ఆర్థిక పరిస్థితులు, నివాస సమస్యలపై స్థానిక సర్పంచులకు పూర్తి అవగాహన ఉంటుందని, అందువల్ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులు, పంచాయతీ పాలకవర్గాలకు కీలక బాధ్యతలు అప్పగించాలని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వివాదాలకు, అవినీతి ఆరోపణలకు తావిస్తున్న కమిటీల పనితీరుపై సమీక్ష నిర్వహించి, అవసరమైతే వాటిని రద్దు చేసి పారదర్శకమైన ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

- లబ్ధిదారుల మనసుల్లో చిగురుస్తున్న ఆశలు...!

గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా జరుగుతున్న సభలు,సమావేశాల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిరుపేదలు, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామని,ఎటువంటి పైరవీలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలపడంతో రెండో విడత జాబితా కోసం నిరుపేదల జీవితాల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఎంపికపై స్పష్టత ఇవ్వాలని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పేదల సొంతింటి కలను సాకారం చేయాల్సిన పథకం,నిజమైన లబ్ధిదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

వెల్దుర్తి మండల ఎంపీటీసీ గా నక్క లక్ష్మీ ప్రమాణ స్వీకారం



వెల్దుర్తి మండల ఎంపీటీసీ గా పట్లవీడు గ్రామానికి చెందిన నక్క లక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమీక్షం లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె కి పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : జేసీ

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కుమార్ నిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన కౌతవరం పీఏసీఎస్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలను అనుసరించాలని జేసీ పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలిగించకుండా ధాన్యం కొనుగోళ్లను నిర్వహించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఏఓ సునీల్, స్థానిక రైతులు కొల్లి నాంజీ, చిట్టిబొమ్మ నరసింహారావు, పరసా పోతురాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.



RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026

హెచ్ఐవీ నియంత్రణ లక్ష్యాల సాధనలో మంచిర్యాల జిల్లాకు 'సురక్షిత జిల్లా' గుర్తింపు,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా 95:95:95 లక్ష్యాలను విజయవంతంగా సాధించిన మంచిర్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని 20 సురక్షిత జిల్లాల జాబితాలో స్థానం సంపాదించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారుల బృందం కలెక్టర్ ను శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం చూపిన అంకితభావం, సమర్థవంతమైన నాయకత్వం, వివిధ శాఖల మధ్య సమన్వయం, అందించిన సహకారంతో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, దిశ బృందం, వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో జిల్లాలో హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు, చికిత్స సేవలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమష్టిగా కృషితో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలిగామని తెలిపారు. హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలను విస్తృతం చేయడం, బాధితులకు సకాలంలో చికిత్స అందించడం, ప్రజలలో అపోహలను తొలగించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ మంచిర్యాల జిల్లాను సురక్షిత జిల్లాగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టి జి ఎ సి ఎ సి ఎస్ జాయింట్ డైరెక్టర్ (ప్రివెన్షన్) కె.ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్, హెచ్ఐవి/ఎయిడ్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సుధాకర్ నాయక్, దిశ సిపిఎం నీలిమ, మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, సిఎస్ఓ రాజేష్, డీఎండీఓ సంతోష్, అధికారులు, మంచిర్యాల సంపూర్ణ సురక్ష కేంద్రం బృందం సభ్యులు పాల్గొన్నారు.

సోహం ఆగ్రో ఇండస్ట్రీస్ అనుమతులు ఇవ్వకూడదు...

•పరిశ్రమ ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయాలి..

•సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్.



మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామ ప్రాంతంలో నూతనంగా నెలకొల్పబోతున్న ఆగ్రోస్ సోహం విత్తనాల ఫ్యాక్టరీ వల్ల పర్యావరణం ప్రజల ఆరోగ్యంపై ముప్పు పొంచి ఉందని ఇట్టి ఫ్యాక్టరీకి అనుమతులు ఇవ్వవద్దని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు,సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేసారు,మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ దామరచర్ల మండలం సమితి సమావేశం సిపిఐ నాయకులు ధీరావత్ లింగ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు,ఇట్టి సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ మండల పరిధిలోని వీర్లపాలెం శివారులో విత్తనశుద్ధి ఫ్యాక్టరీని నిర్మాణం చేపట్టేందుకు ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నారుని విత్తన శుద్ధి ఫ్యాక్టరీకి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందనీ ఆ ఫ్యాక్టరీ వలన ప్రతి రోజు 450 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ నిత్యం ఫ్యాక్టరీ నుండి విడుదల అవుతుందనీ దాని వలన శ్వాసకోస వ్యాధులు చిన్నపిల్లలకు వృద్ధులకు ప్రజలకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అన్నారు,వ్యవసాయ భూములు పూర్తిగా ధ్వంసం అయ్యే పరిస్థితి ఉందని కృష్ణ నది వెంట ప్రజలు పశువులు గొర్లు బర్లు ప్రతిరోజు వెళ్తాయని ఈ విత్తన శుద్ధి ఫ్యాక్టరీ కి ప్రతిరోజు 50 లక్షల లీటర్ల నీళ్లను జీవనది కృష్ణా బేసిక్ నుండి వాడతారని దీనివలన నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితి ఉందని అన్నారు,మండలంలో సుమారు 66000 వేల జనాభా కలిగినటువంటి ఈ ప్రాంతానికి ఫ్యాక్టరీ వాడే ఒక్కరోజు నీరు మండలంలోని ప్రజలందరికీ ఒక్క రోజు అన్ని అవసరాలకి వాడుకోవచ్చునని ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరగకుండా మండల ప్రజలు అందరు పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని ఇక్కడ నిర్మాణం జరగకుండా చూడవలసిన బాధ్యత మండల ప్రజల మీద ఉందని అన్నారు,ఈ ఫ్యాక్టరీ వలన వెలువడే కాలుష్యం చిన్నపిల్లలకు పెద్దలకు శ్వాస కోస వ్యాదులు వచ్చే పరిస్థితులు వుంటాయని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా చెప్పటం జరిగిందని ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే రసాయనాన్ని పెట్రోల్ లో కలిపేందుకు ప్రయత్నంలో భాగంగానే ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని దీనిని వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు వ్యాధుల బారిన పడతారని మండలంలో గతంలో డక్కన్ క్రిమికల్ ఫ్యాక్టరీని పెట్టడం వలన పశువులు,గోర్లు,బర్లు అనేకం చనిపోయినటువంటి పరిస్థితి మనందరికీ తెలిసిన విషయమేనని కావున ఫ్యాక్టరీని వ్యతిరేకించవలసినటువంటి అవసరం ఉందని అంతేగాక పెద్దదేవులపల్లిలో నిర్మించిన రెడ్డి ల్యాబ్ ఫ్యాక్టరీ వలన ఆ ప్రాంత ప్రజలు కూడా చాలా ఇబ్బందులు పడ్డారని భవిష్యత్తుతరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీని వ్యతిరేకించాలని అన్నారు.ఇట్టి సమావేశంలో సిపిఐ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్,జమ్ముల కోటయ్య,డి శాంత,సీనియర్ పార్టీ నాయకులు గజ్జల లక్ష్మి నరసింహ రెడ్డి,లక్ష్మయ్య,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

రీ- సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి,

•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండలంలోని కోనూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో మండల తహసిల్దార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులకు రీసర్వే ప్రక్రియపై ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, రీసర్వే ఆవశ్యకత, ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. రీసర్వే వల్ల భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి, రీసర్వేకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులను తహసిల్దార్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్, సంబంధిత పట్టాదారుల సమక్షంలో సర్వే పనుల పురోగతిని తనిఖీ చేశారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాసిపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే, భూ సేకరణ, మ్యుటేషన్, కోర్టు కేసులు, జి.ఓ. ఎం.ఎస్. నంబర్లు 76, 59, ఎస్.ఐ.ఆర్., భూ భారతి ఫైళ్లు, మీ సేవ ద్వారా పెండింగ్‌లో ఉన్న ధ్రువపత్రాల జారీ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా అంశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పరిష్కరించాలని, రీసర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ దేశ్ పాండే, ఆయా గ్రామాల సర్పంచులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో ఆసరా పెన్షన్ల పంపిణీ.



దశాబ్దాలుగా ఎదురు చూపులకు శుభం పలికిన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఇచ్చిన హామీనీ నెరవేర్చిన వైనం. లిఅర్హుల కళ్ళల్లో ఆనందం– పల్లెల్లో పండగ వాతావరణం తొండల గోపవరం గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన ఒంటరి మహిళలకు వితంతువులు వికలాంగులకు ఆసరా పెన్షన్ అధికారిక మంజూరు పత్రాలను గ్రామ సర్పంచ్ షేక్ కన్నా సాహెబ్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి చేబ్రోలు కృష్ణ సూర్యదేవర వెంకటేశ్వరరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డ్ మెంబర్లతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల్లో ఎంతోమంది వితంతువులు ఒంటరి మహిళలు వికలాంగులు ఆసరా పెన్షన్ కోసం ఎదురుచూసినా దక్కని ఫలితం ప్రజా ప్రభుత్వం అమల్లోకి వచ్చిన కొన్ని నెలల్లోనే అర్హులకు ఆసరా పెన్షన్ ఇవ్వడం వారి కుటుంబాలకు మెరుగైన ఆర్థిక వెసులుబాటు కలగ తుందని తద్వారా ఒకరి మీద ఆధారపడి జీవించాల్సిన పరిస్థితి లేకుండా ఉంటుందని అన్నారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా భట్టి విక్రమార్క గారు ఇచ్చిన హామీని నెరవేర్చి పాదయాత్రలో ప్రభుత్వ అమల్లోకి వస్తే నెరవేరుస్తామన్న హామీలన్నిటిని నెరవేర్చుకుంటూ ప్రజా రంజక పరిపాలన అందిస్తూ రామరాజ్యంగా ప్రజల యొక్క మన్ననా లను పొందుతున్నదని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి రవికుమార్ నల్లమల రామ్మోహన్రావు బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య కాశీబోయిన అరుణా శేషు కుమార్ మేడేపల్లి భవాని శివకుమార్ షేక్ బికార్ అద్దంకి జయరావు పారుపల్లి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

దుర్గి మండల ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన..

•యాగంటి నాగలక్ష్మి నరేష్ లకు అభినందనలు తెలియజేసిన

•డాక్టర్ కుక్కమూడి ప్రసాద్



దుర్గి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం జరిగిన ప్రత్యేక సమావేశ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఎన్నిక మరియు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని, దుర్గి మండల
ఎంపీపీ గా నూతనంగా ఎన్నికైన టిడిపి సీనియర్ నాయకులు యంగ్ డైనమిక్ లీడర్ యాగంటి నాగలక్ష్మి నరేష్ లను టిడిపి సీనియర్ నాయకులుఎ పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ వారిని శాలవాలతో ఘనంగా సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. దుర్గి మండల నూతన ఎంపీపీగా యాగంటి నాగలక్ష్మి నరేష్ ఎన్నిక కావటం సంతోషంగా ఉందని, దుర్గి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని , దుర్గి మండల అభివృద్ధికి కృషి చేయాలని మండలలోని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించి మండల ప్రజల మన్ననలు పొందాలని ఆయన కోరారు.
అనంతరం నూతనంగా ఎన్నికైన దుర్గి మండల ఉపాధ్యక్షులు గాలి పద్మావతి మరియు ఎంపీటీసీ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

మొగల్తూరు ఐదవ ఎంపిటిసి పరిధి అభివృథే లక్ష్యం



ఎంపీటీసీ విజేత లక్కు బాలాజీ స్పష్టికరణ



మొగల్తూరు గ్రామంలో 5 నెంబర్ ఎంపీటీసీ సభ్యుడిగా గెలిపించిన కొత్త కాయల తిప్ప, పెద్ద పల్లవపాలెం, నల్లంవారి తోట, గుంటపల్లవపాలెం గ్రామాలకు చెందిన ఓటర్లకు కృతజ్ఞత అభినందనలునీ కూటమి పార్టీ నేతలు మద్దతుతో గెలిచిన జనసేన పార్టీ నాయకుడు మొగల్తూరు ఐదో నెంబర్ ఎంపీటీసీ విజేత లక్కు బాలాజీ కి అన్నారు. గురువారం మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయం నందు మొగల్తూరు ఐదో నెంబర్ ఎంపీటీసీ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. నరసాపురం శాసనసభ్యుడు బొమ్మిడి నాయకర్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు ల సంయుక్త సహకారంతో కూటమి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేశానని ఐదో ఎంపీటీసీ పరిధిలో ఉన్న ఓటర్ల సహకారంతో మంచి మెజార్టీతో గెలుపొందినట్లు తెలిపారు. ఎంపీటీసీ పరిధిలో పెద్దలు కూటమి పార్టీ నేతలు అభిమానులు కార్యకర్తలు నాయకులు సంయుక్త సహకారంతో ఆదర్శవంతమైన ఎంపీటీసీ గా అభివృద్ధి పరిచేందుకు తమ శక్తివంతన లేకుండా పని చేస్తానని బాలాజీ తెలిపారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ల సహకారంతో అభివృద్ధి సంక్షేమ పనులు అతివేగంగా అమలుపరచి ప్రజలకు విశిష్టమైన సేవలు అందించి మంచి గుర్తింపు తీసుకువస్తానని తెలిపారు. మొగల్తూరు ఎంపీపీగా ఎన్నికైన కొల్లాటి ఉషారాణి గోపికృష్ణ, వైస్ ఎంపీపీ గా ఎన్నికైన బొల్లా నారాయణ విటల్ కు, నూతన ఎంపీటీసీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సహచర సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు.

దెందుకూరులో అర్హులకు నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ





గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులకు పింఛన్ పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాసేవయే తమ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తోట సీతారామయ్య, పగిడిపల్లి కిషోర్, పగిడిపల్లి నాగరాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వూట్ల రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ నన్నేబోయిన గంగరాజు పగిడిపల్లి వెంకటేశ్వర్లు మాజీ విద్యాకమిటీ చైర్మన్ పగిడిపల్లి శ్రీనివాసరావు నంద్రు నాగార్జున మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ప్రతీ గుమ్మానికి తానే స్వయంగా వెళ్ళి అందజేసిన సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు

మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మధిర మండలం దెందుకూరు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

భద్రాచలం చాంబర్ ఎన్నికల నిర్వహణ పై వ్యాపారులు, రాజకీయ పార్టీల అసంతృప్తి.

ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ అధికారిని నియమించాలని వ్యాపారస్తులవిజ్ఞప్తి

గత 10 ఏళ్లుగా భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల నిర్వహణపై వ్యాపారస్తులు, స్థానిక ప్రధానరాజకీయ పార్టీలు ఛాంబర్ ఎన్నికల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ ఉండడం జగమెరిగిన సత్యమే. నవంబర్ 29వ తేదీ ఛాంబర్ ఎన్నికలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ ఎన్నికలు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగడం లేదని స్థానిక వ్యాపారులు బచ్చు శ్రీనివాస్, భరత్, కల్కి వాసులు ఎన్నికల నిర్వహణ పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నేత ప్రముఖ న్యాయవాది పడిశిరి శ్రీనివాసరావు, మరియు బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ లు ఎన్నికలలో ఏకపక్ష నిర్ణయాలు చేయకూడదని, భద్రాచలం చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఎన్నికలు న్యాయబద్ధంగా జరపాలని, డిమాండ్ చేశారు. చాంబర్ ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగడంలేదని వ్యాపారులు, రాజకీయ పార్టీల నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నందున, ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి, చాంబర్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వఅధికారి నియమించా లని వ్యాపారస్తులు కోరుతున్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీగా డొల్లా బేబీకుమారి, రత్నరాజు



ప్రమాణ స్వీకారం ప్రజాసేవకు నూతన బాధ్యతలు స్వీకరణ



మొగల్తూరు మండల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన నూతన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో డొల్లా బేబీకుమారి రత్నరాజు ఎంపీటీసీ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన ఆమె, అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి నూతన బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పాల్గొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని స్థానిక నాయకులు ఆకాంక్షించారు. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధిలో ఎంపీటీసీ సభ్యుల పాత్ర కీలకమని, ప్రజల అవసరాలను గుర్తించి అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు సూచించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
శుక్రవారం నవంబర్ 20, 2026



మన సంస్కృతిని ఎప్పటికీ తక్కువ చేయను.. రాధికా ఆప్టే వివాదంపై కీర్తి క్లారిటీ!

నటి రాధికా ఆప్టే వ్యాఖ్యలపై నెలకొన్న వివాదానికి హీరోయిన్ కీర్తి సురేశ్ తాజాగా వివరణ ఇచ్చారు. రాధికా ఆప్టే మాట్లాడిన సమయంలో ఆమె ఉద్దేశం తనకు పూర్తిగా అర్థం కాలేదని అన్నారు. ప్రస్తుతం తన కొత్త సినిమా 'సత్యవాన్ సావిత్రి' ప్రమోషన్లలో బిజీగా ఉన్న కీర్తి.. ఓ ఇంటర్వ్యూలో రాధికా ఆప్టే వ్యాఖ్యల వివాదంపై స్పందించారు.

గతంలో ఓ తెలుగు సినిమాలో తనకంటే ఎక్కువ వయసున్న హీరోతో రొమాన్స్ చేయాల్సి వచ్చిందని, కథలో భాగంగా తన మేనమామను పెళ్లి చేసుకునే పాత్రలో నటించానని రాధికా ఆప్టే ఇటీవల వ్యాఖ్యానించారు. అవి సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఆ సమయంలో రాధికా ఆప్టే పక్కనే ఉన్న కీర్తి సురేశ్ నవ్వుతూ కన్పించడం కూడా విమర్శలకు కారణమైంది. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై స్పందించిన కీర్తి.. "సినిమాలో మేనమామతో పెళ్లి గురించి రాధికా ఆప్టే ఏ ఉద్దేశంతో మాట్లాడారో మొదట నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత ఆమె మన దక్షిణాది సంప్రదాయం గురించి మాట్లాడుతున్నారని తెలిసింది. మన సంస్కృతిని నేను ఎప్పటికీ తక్కువ చేసి మాట్లాడను. ఉత్తరాది వారికి మన సంప్రదాయాల గురించి తెలియకపోవచ్చు" అని స్పష్టం చేశారు.

'100 గ్రేటెస్ట్ స్టార్స్' జాబితాలో షారుఖ్.. ఆస్కార్ విజేతలను వెనక్కి నెట్టి..



బాలీవుడ్ అగ్ర నటుడు షారుఖ్ ఖాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజీన్ 'వెరైటీ' విడుదల చేసిన 'ది 100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్ ఆఫ్ ఆల్‌టైమ్' జాబితాలో చోటు సంపాదించుకున్నారు. ఆయన 92వ స్థానాన్ని సొంతం చేసుకున్నట్లు వెరైటీ తెలిపింది. షారుఖ్ ఈ జాబితాలో నిలిచిన ఏకైక భారతీయ నటుడు కావడం విశేషం. హాలీవుడ్ ప్రముఖ నటీనటులు సిల్వెస్టర్ స్టాలొన్ (99), ఎడిల్ ముర్ఫీ (96) లాంటివారితో పాటు, ఆస్కార్ అవార్డులు అందుకున్న జొవాక్విన్ ఫ్యూనిక్స్ (93), ఎమ్మా స్టోన్ (94), ఫిలిప్ సెయ్‌మర్ హఫ్‌మాన్ (95)ల కన్నా షారుఖ్ ముందుండటం గమనార్హం. కెరీర్ తొలినాళ్లలో బాజీగర్, డర్ లాంటి చిత్రాల్లో ప్రతినాయక ఛాయలున్న పాత్రలతో మెప్పించిన షారుఖ్, ఆ తరువాత దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగే, దేవదాస్ లాంటి చిత్రాలతో రొమాంటిక్ హీరోగా చెరగని ముద్ర వేశారని వెరైటీ కొనియాడింది. అభిమానులు ఆయన్ను ముద్దుగా కింగ్ ఖాన్ అని పిలుస్తారని పేర్కొంది.

ఇక ఈ జాబితాలో 1950ల నాటి గ్లామరస్ తార మార్లిన్ మన్రోకు తొలి స్థానం దక్కింది. రెండో స్థానంలో అలనాటి ప్రముఖ నటుడు హమ్‌ఫ్రీ బొగర్ట్, మూడో స్థానంలో సుప్రసిద్ధ హాస్య నటుడు చార్లీ చాప్లిన్ నిలిచారు.

నాగచైతన్య సరసన సాత్విక



కొత్త కథానాయిక సాత్విక వీరవల్లి తన తదుపరి చిత్రంలో నాగచైతన్యకు జోడీగా నటించనున్నారు. 'ఆకాశంలో ఒక తార' సినిమాతో పరిచయమవుతున్న కథానాయిక సాత్విక. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొస్తున్న ఈ చిత్రాన్ని ఎడిటింగ్ దశలోనే చూసి సాత్వికని తదుపరి సినిమా కోసం ఎంపిక చేసినట్టు ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. అది నాగచైతన్య కథానాయకుడిగా రూపొందనుందనీ ఆయన వెల్లడించారు. గీతా ఆర్ట్స్ సంస్థలో నాగచైతన్య 25వ చిత్రం తెరకెక్కనున్న సంగతి ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. చైతూ, సాత్విక వీరవల్లి కలయికలోనే ఆ చిత్రం రూపొందనున్నట్టు తెలుస్తోంది. దర్శకుడు ఎవరనే విషయంలో మాత్రం స్పష్టత రావల్సి ఉంది.

జీవితంలో ఓ అత్యుత్తమమైన అనుభవం... ఈ చిత్రం



"ఇప్పటివరకూ మనవాళ్లు అన్ని బంధాలపైనా సినిమాలు తీశారు. 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' చూశాక స్నేహంపై సినిమా రావడానికి ఇన్నేళ్లు పట్టిందా? అనిపించింది. ఎప్పటికీ నిలిచిపోయేదే స్నేహం. ఆ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం జీవితంలో ఓ అత్యుత్తమమైన అనుభవంలా ఉంటుంది. నా కెరీర్‌లో ఇదొక మైలురాయిలాంటి చిత్రం" అన్నారు విష్వక్‌సేన్. ఆయనతోపాటు అభినవ్ గోమఠం, శ్రీనాథ్ మాగంటి, వెంకటేశ్ కాకుమాను, అనీషా ఆంబ్రోస్, శివాత్మిక రాజశేఖర్ ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రమే 'ఈ నగరానికి ఏమైంది రిపీట్'. తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహించారు. సృజన్ ఎరబోలు, సందీప్ నాగిరెడ్డి నిర్మాతలు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుక జరిగింది. ప్రముఖ నిర్మాతలు డి.సురేశ్‌బాబు, దిల్‌రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

విష్వక్‌సేన్ మాట్లాడుతూ "ఇప్పటివరకూ ఎవ్వరూ చూపించని భావోద్వేగ లోతుని ఈ సినిమాతో చూపించారు తరుణ్. ఈ సినిమాకీ, నా జీవితానికీ హీరో తనే. సినిమా చూసి బయటకు వచ్చాక కూడా నన్ను వెంటాడిందీ కథ" అన్నారు. తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ "ఎనిమిదేళ్ల కిందట వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది?' సినిమా సమయంతో పోల్చి చూస్తే ఈ ప్రయాణంలో విష్వక్, అభినవ్ తదితరులంతా ఎంతో ఎదిగారు. కానీ ఈ చిత్రం కోసం మళ్లీ ఎనిమిదేళ్లు వెనక్కి వెళ్లి, సెట్‌లో అంతే సాధారణంగా గడుపుతూ ఈ చిత్రం చేశారు. చిన్న పిల్లలు, తల్లిదండ్రులు, స్నేహితులు అందరూ కలిసి చూసేలా ఉంటుందని" అన్నారు.

"ఎనిమిదేళ్ల తర్వాత 'ఈ నగరానికి ఏమైంది?' రెండో భాగం తీయడం ఆనందంగా ఉంది. రెండేళ్లుగా తరుణ్‌భాస్కర్ కోర్ట్ కేసులు, ఇంటి నిర్మాణం... ఇలా ఎన్నో సవాళ్లని ఎదుర్కొంటున్నాడు. తనకు ఓ సోల్‌మేట్‌లా, కుటుంబంలా ఈషా నిలిచింది. ఈ చిత్రం అందరికీ నచ్చుతుంది" అన్నారు నటి, తరుణ్ భాస్కర్ తల్లి గీతా భాస్కర్. ఈ కార్యక్రమంలో చిత్రబృందం పాల్గొంది.

జీరో కట్స్.. సల్మాన్ సినిమా సెన్సార్ పూర్తి..



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన తాజా చిత్రం 'మాతృభూమి'. ఎన్నో అడ్డంకులు దాటుకున్న ఈ సినిమా ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాదు.. ఎలాంటి కట్స్ సూచించకుండానే సినిమా విడుదలకు అనుమతి లభించడం విశేషం. 2 గంటల 34 నిమిషాల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. దేశ రక్షణ కోసం సైనికాధికారి చేసే పోరాటంతో పాటు, ఆయన కుటుంబాన్ని నిలబెట్టేందుకు భార్య పడే తపనను ఇందులో చూపించనున్నారు.

మొదట ఈ సినిమాను 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' పేరుతో ప్రకటించారు. 2020లో గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో దీనిని రూపొందించారు. అయితే 2026 మార్చిలో చిత్ర టైటిల్‌ను 'మాతృభూమి'గా మార్చారు. సినిమా స్క్రిప్ట్‌లోనూ మార్పులు చేశారంటూ వచ్చిన ప్రచారాన్ని సల్మాన్ ఖాన్ ఖండించారు. సెన్సార్ బోర్డు, ఇతర ప్రభుత్వ సంస్థలు సినిమా చూసిన తర్వాత ఎలాంటి తప్పులూ గుర్తించలేదని ఆయన ఇటీవల వెల్లడించారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహించిన ఈ సినిమాను మొదట నవంబర్ 20న విడుదల చేయాలని భావించినప్పటికీ.. కొన్ని కారణాలతో వాయిదా పడింది. తాజాగా డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం నిర్ణయించింది.

సూర్య 48లో ఐశ్వర్య!



కథానాయకుడు సూర్య 'వీరభద్రుడు', 'విశ్వనాథ్ అండ్ సన్స్', 'సీన్' చిత్రాలతో హ్యాట్రిక్ విజయాలందుకుని జోరుమీదున్నారు. ఇప్పుడీ జోష్‌లోనే తన 48వ సినిమాని చకచకా పూర్తి చేసే పనిలో పడ్డారు. 'జైభీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దీనికి దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. హోంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. కయాదు లోహర్ కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలోకి మరో నాయిక అడుగు పెట్టనున్నట్లు తెలిసింది. 'పొన్నియిన్ సెల్వన్', 'మట్టి కుస్తీ' లాంటి విజయవంతమైన చిత్రాలతో మెప్పించిన ఐశ్వర్య లక్ష్మి ఇందులో ఓ ప్రత్యేక పాత్రలో అలరించనున్నారని సమాచారం. ఈ సినిమా తాజాగా జపాన్‌లో ఓ కీలక షెడ్యూల్‌ని పూర్తి చేసుకోగా.. ఈ నెలాఖరున చెన్నైలో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకోనుంది. అందులో ఐశ్వర్య కూడా పాల్గొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇది 'జైభీమ్' తరహాలోనే వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న సినిమా. ఇందులో సూర్య డాక్టర్‌గా కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇది వచ్చే ఏడాది ప్రథమార్థంలో థియేటర్లలోకి రానుంది.

'మ్యాడ్' ఫేమ్ రామ్ నితిన్ కొత్త సినిమా.. తెలుగు, తమిళ భాషల్లో లవ్‌స్టోరీ!



జన తెలంగాణ సినిమా

'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలతో ప్రేక్షకులకు దగ్గరైన యువ హీరో రామ్ నితిన్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సోల్జర్స్ ఫ్యాక్టరీ (గాశీశ్రీఎఅవతీం ఖ్ఝీష్‌శీతీఎ), రెడాక్టెడ్ స్టూడియోస్ (=వఝుష్‌వఎ హ్బఎఅశీం) సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కనుంది. టైటిల్ ఖరారు కాని ఈ చిత్రం ఓ అందమైన ప్రేమకథగా తెరకెక్కనుంది. ఈ సినిమాలో రామ్ నితిన్ సరసన ప్రధానా నాథన్ (గాతీఖ్ఝుఅఝ చీఖ్ఝుఅ), తేజు అశ్విని (ఎవయిబ ఞాంఫ్ఝఎఅఅఅ)హీరోయిన్లుగా నటిస్తున్నారు. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న రామ్ నితిన్‌కు ఈ సినిమా మరో మంచి సినిమా అవుతుందని మేకర్స్ అంటున్నారు. ఈ సినిమాతో కార్తిక్ జై పళని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఇప్పుడు తన తొలి సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక హీరోయిన్ల విషయానికి వస్తే.. ప్రధానా నాథన్ (గాతీఖ్ఝుఅఝ చీఖ్ఝుఅ) 'పార్కింగ్', 'టీటీటీ' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం జీవీ ప్రకాశ్ కుమార్ హీరోగా నటిస్తున్న 'నింజా' (చీఅఅయ్యి) సినిమాలో కథానాయికగా కనిపించనున్నారు. మరో హీరోయిన్ తేజు అశ్విని 'ఎన్న సొల్ల పోగిరై' (జుఅఅఝ గాశీశ్రీశ్రీఝ గాశీస్త్రఅఖ్ఝీఅ) సినిమాతో ప్రేక్షకులకు పరిచయమయ్యారు. ప్రస్తుతం అర్జున్ దాస్ హీరోగా నటిస్తున్న 'సూపర్ హీరో బాబు' సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. దర్శకుడిగా, నిర్మాతగా గుర్తింపు తెచ్చుకున్న కేఎస్ సినిష్ (ఖూ గాఅఅఅంఫ్ట్ర) స్థాపించిన నిర్మాణ సంస్థ సోల్జర్స్ ఫ్యాక్టరీ (గాశీశ్రీఎఅవతీం ఖ్ఝీష్‌శీతీఎ). చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ మంచి కథాంశాలతో సినిమాలను నిర్మిస్తోంది. ఈ సంస్థ నిర్మించిన 'పార్కింగ్' (2023) సినిమా మూడు జాతీయ చలనచిత్ర అవార్డులను అందుకుంది. ఈ బ్యానర్‌పై సత్య, సందీప్ కిషన్ నటించిన తెలుగు చిత్రం 'వివాహ భోజనంబు', తమిళ చిత్రం 'డిక్కిలోనా' (ణఅఎఎఅశ్రీశీశీఅఝ) తెరకెక్కాయి. అర్జున్ దాస్ నటిస్తున్న 'సూపర్ హీరో బాబు', జీవీ ప్రకాశ్ కుమార్ నటిస్తున్న 'నింజా'(చీఅఅయ్యి) చిత్రాలు కూడా నిర్మాణంలో ఉన్నాయి. శాంజన్ జి (గాఫ్ఝుఅయ్యిఅ +). స్థాపించిన రెడాక్టెడ్ స్టూడియోస్(=వఝుష్‌వఎ హ్బఎఅశీం) సంస్థ తమిళ, మలయాళ చిత్ర పరిశ్రమల్లో పలు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 'సూపర్ హీరో బాబు', 'ఫ్యామిలీ ట్రిప్' వంటి సినిమాలతో పాటు జయరామ్, సిమ్రాన్ కలయికలో మరో చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పుడు సోల్జర్స్ ఫ్యాక్టరీతో కలిసి నిర్మిస్తున్న రామ్ నితిన్ సినిమా ద్వారా రెడాక్టెడ్ స్టూడియోస్ (=వఝుష్‌వఎ హ్బఎఅశీం) తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతోంది. ఈ కొత్త సినిమా గురించి సోల్జర్స్ ఫ్యాక్టరీ (గాశీశ్రీఎఅవతీం ఖ్ఝీష్‌శీతీఎ) ప్రతినిధులు మాట్లాడుతూ.. "రెడాక్టెడ్ స్టూడియోస్ (=వఝుష్‌వఎ హ్బఎఅశీం) తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో సినిమా నిర్మించడం ఆనందంగా ఉంది. మంచి నటీనటులు, కొత్త టాలెంటెడ్ సాంకేతిక బృందంతో ఈ ప్రేమకథను రూపొందిస్తున్నాం. కొత్తవారిని, కొత్త ఆలోచనలను, విభిన్నమైన కథలను ఎప్పుడూ ప్రోత్సహించడమే మా సంస్థ లక్ష్యం. ఈ సినిమా ద్వారా ప్రేక్షకులకు మంచి అనుభూతిని అందిస్తామని ఆశిస్తున్నాం. భవిష్యత్తులోనూ వివిధ భాషల్లో మరిన్ని ఆసక్తికరమైన సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం" అని తెలిపారు. రామ్ నితిన్ హీరోగా నటిస్తున్న ఈ కొత్త తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం త్వరలోనే మరిన్ని వివరాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. టైటిల్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర బృందం త్వరలో వెల్లడించనుంది.

కుమార్తెపై అసత్య ప్రచారాన్ని సహించను.. తండ్రిగా మౌనంగా ఉండలేను: నటుడు అర్జున్



తన పెద్ద కుమార్తె, నటి ఐశ్వర్య అర్జున్ వ్యక్తిగత జీవితంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని నటుడు అర్జున్ ఖండించారు. ఆమె వ్యక్తిత్వాన్ని కించపరిచేలా, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల తన చిన్న కుమార్తె అంజనా వివాహం సందర్భంగా ఐశ్వర్య వ్యక్తిగత జీవితంపై సోషల్ మీడియాలో కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఆమె వైవాహిక జీవితంలో సమస్యలు ఉన్నాయంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.

ఈ నేపథ్యంలో అర్జున్ స్పందిస్తూ.. "ఒక తండ్రిగా నా కుమార్తెను లక్ష్యంగా చేసుకుని ఆధారాలు లేని, అవమానకరమైన ఆరోపణలు చేస్తుంటే చూస్తూ మౌనంగా ఉండలేను. నటులుగా మేము ప్రజాజీవితంలో ఉన్నప్పుడు ఊహాగానాలు, విమర్శలు సహజమని అర్థం చేసుకుంటాం. సెలబ్రిటీలం అయినంత మాత్రాన మా గురించి ఏదైనా మాట్లాడే హక్కు ఎవరికీ ఉండదు. ఈ అసత్య ప్రచారంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశాం" అని అర్జున్ వెల్లడించారు.

పత్రికా రంగాన్ని తానెంతో గౌరవిస్తానని తెలిపిన అర్జున్.. నిజానిజాలు, విశ్వసనీయత గురించి ఏమాత్రం పట్టించుకోకుండా ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఒక తండ్రిగా తన కుమార్తెకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. "ఈ విషయంలో ప్రతి మహిళ గౌరవాన్ని గుర్తించాలి. ముఖ్యంగా కుటుంబం నుంచి మద్దతు లేని మహిళలపై ఇలాంటి ఆరోపణలు తీవ్ర ప్రభావం చూపుతాయి. ఇప్పటికే కష్టాల్లో ఉన్న వారి జీవితాన్ని మరింత క్లిష్టతరం చేస్తాయి. ఏ మహిళ కూడా ఇలాంటి పరిస్థితులను ఒంటరిగా ఎదుర్కోవాల్సిన అవసరం రాకూడదు" అని పేర్కొన్నారు

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775